


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162


**ఈడెన్ గార్డెన్స్‌లో కేకేఆర్ బ్యాటర్ల సిక్సర్ల వర్షం...**




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 132 | ఆదివారం 17 - 05 -2026 | పేజీలు : 12 | వెల-3


టాప్ న్యూస్

## విదేశీ పర్యటనలపై పన్ను అంటూ కథనాలు

- ఓ టీవీ ఛానల్ కథనంపై మోడీ స్పందన
- అలాంటిదేమీ లేదంటూ ఎక్స్‌లో పోస్ట్



విదేశీ పర్యటనలపై కూడా కేంద్ర ప్రభుత్వం పన్ను లేదా

## తైవాన్‌పై మాట మార్చిన ట్రంప్

- చైనా పర్యటన తరవాత వైఖరిలో మార్పు



తైవాన్ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక

## నీట్ పేపర్ లీక్ కేసు

### పుణెకు చెందిన బాటనీ టీచర్ మనీషా అరెస్ట్

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మరో కీలక సూత్రధారి, పుణెకు చెందిన బోటనీ టీచర్ మనీషా మందారేను సీబీఐ అరెస్ట్ చేసింది. ఆమె నీట్ బయాలజీ ప్రశ్నాపత్రం లీక్ కావడంలో కీలక పాత్ర

## 18న కేరళలో యూడీఎఫ్ ప్రభుత్వం

- నేడు గవర్నర్‌కు మంత్రుల జాబితా
- కాబోయే సిఎం అభ్యర్థి సతీషన్ వెల్లడి



## నీట్ పేపర్ లీక్ వ్యవహారం

సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక ్కు సం బం ధించి కేంద్రంపై లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారంనాడు విమర్శలు కొనసాగించారు.



- ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి
- మోడీని డిమాండ్ చేసిన రాహుల్





# పేదరికం లేని సమాజామే లక్ష్యం

**స్వచ్ఛత మన జీవితోల భాగం కావాలి**

**ఎక్కువమంది పిల్లలే మనకు సంపద**

**స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు**

పేదరికం లేని సమాజం చూడాలనేదే తన కోరిక అని సీఎం చంద్రబాబు అన్నారు. సమాజం మారితే స్వచ్ఛాంధ్ర సాకారమవుతుందని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



# ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

**ప్రజలు ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి**

**స్వాచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర**

ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శనివారం మచిలీపట్నం రైతు బజార్ ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో నిర్వహించాలన్నారు. గ్రామ వార్డు, సచివాలయాల వారీగా ప్రతినెల మూడో శనివారం ఈ కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను, ప్రజలకు జరిగే నష్టాలను వివరించాలని.. దీనిపై సమగ్ర అవగాహనతో ముందుకు వెళ్లాలని అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల ప్రైవేటీకరణ ప్రస్తుత పరిస్థితుల్లో తప్పనిసరి అని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు సబ్సిడీ ఇస్తున్నప్పటికీ.. ఒక్కో బస్సు ధర సుమారు రూ. 1.60 కోట్ల నుంచి రూ. 1.70 కోట్ల వరకు ఉందన్నారు. ?ఇంత పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించి బస్సులను కొనుగోలు చేయడం ప్రస్తుతానికి ఆర్టీసీకి, ప్రభుత్వానికి సాధ్యం కాని పనిగా చెప్పుకొచ్చారు. దీనికి బదులుగా బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగిస్తే.. వారే పెట్టుబడులు పెట్టి బస్సులను నడుపుతారన్నారు. దీనివల్ల ఆర్టీసీపై అదనపు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. సుమారు 10 వేల బస్సులు నడుస్తున్నాయని ఆర్టీసీ చైర్మన్ తెలిపారు. వాటన్నింటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలంటే దాదాపు రూ. 15 వేల కోట్లు అవసరమని చెప్పారు.

## కూటమి పాలనలో అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయి:

కూటమి పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందన్న జగన్

రాష్ట్రం అభివృద్ధి చెంది ఉంటే రెవెన్యూ కూడా పెరగాలి కదా అని ప్రశ్న

ఆదాయం తగ్గిపోవడాన్ని ప్రభుత్వం సంపద సృష్టి అని ఎలా పిలుస్తుందన్న జగన్



## రాయల్ ఎన్ ఫీల్డ్ బండెక్కిన చంద్రబాబు...

శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన సీఎం చంద్రబాబు

'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి

పోలీసులు ఏర్పాటు చేసిన హెల్మెట్ బ్యాంక్‌కు ప్రశంసలు

హెల్మెట్ ధరించి రాయల్ ఎన్ ఫీల్డ్ బైక్‌పై కూర్చున్న చంద్రబాబు

సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో



## నేతలు, అధికారుల పొదుపు మంత్రం

ఈ-బైక్‌పై మంత్రి పార్థసారథి పర్యటన

పల్లె వెలుగు బస్సు ఎక్కిన ఎమ్మెల్యే మాధవి

సైకిల్ తొక్కిన మన్యం కలెక్టర్, జేసీ



# నెదర్లాండ్స్ పర్యనటలో ప్రధాని మోడీ



- మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం
- సెమీ కండక్టర్ల విషయలంఓ భారత్ దూసుకెళ్తోందని వెల్లడి
- యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన
- మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు

సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని..

# పోలీసులకు లొంగిపోయిన భగీరథ



**లాయర్ల సమక్షంలో అప్పగించానన్న బండి**

**నార్సింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల వెల్లడి**

పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్‌ను అడ్వకేట్ల సమక్షంలో పోలీసులకు అప్పగించారు. చట్టం మీద గౌరవంతోనే భగీరథ్‌ను పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే.. చట్టానికి అందరూ లోబడి ఉండాల్సిందే అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..'నా కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు ఆరోపణలు వచ్చాయి. చట్టాలపై ఉన్న గౌరవంతో అడ్వకేట్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. నేను ఇంతకు ముందే చెప్పా.. చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే.

# పేరికం లేని సమాజామే లక్ష్యం

తలసరి ఆదాయం పెంచాలనేది తన ప్రధాన లక్ష్యమన్నారు. సంపద సృష్టించి పేదవాళ్లకు పంచాలి. ఆర్థిక అసమానతలు తగ్గించాలి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చిందంటే అది అధికారుల వల్లే వస్తుంది. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రతో స్వచ్ఛత వైపు అడుగులు వేస్తున్నాం. స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. అదే మనకు మంచి చేస్తుంది. అలవాట్లు మారాలి.. తద్వారా సమాజం మారుతుంది. గత 16 నెలలుగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నాం. వ్యర్థాల నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నాం. ఒకప్పుడు నా పాదయాత్రల సమయంలో చెత్తే ఎక్కువ కనిపించేది. చెత్త నుంచి సంపద సృష్టించడానికి పార్కులు ఏర్పాటు చేశాం. సింగిల్ యూజ్ ప÷-లాస్టిక్‌ను నిషేధించాలి. గత 23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో మన పిల్లలకు 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి. విశాఖకు గూగుల్ తీసుకొచ్చాం. పరిశ్రమలతో ఉత్తరాంధ్రకే వలసలు రావాలని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. పిల్లలే సంపద అని ఇవాళ చెబుతున్నా. మూడో బిడ్డ పుట్టిన వెంటనే రూ.30 వేలు ఇస్తాం. నాలుగో బిడ్డ పుడితే.. రూ.40 వేలు ఇస్తాం. పిల్లలు భారమనుకోకూడదు.. వాళ్లే సంపద అని గుర్తించాలి. తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తున్నాం. భగవంతుడు కరుణిస్తే.. ఈ మొత్తాన్ని పెంచుతాం అని అన్నారు. గత ఐదేళ్లు గొడ్డలి పార్టీ చేసిన అరాచకం చూశాం. ప్రజల ఆస్తులన్నీ మార్చేసి గందరగోళం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలు చేపట్టాం. భూ తగాదాలు లేకుండా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది.

# ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఆర్టీసీపై ఇప్పటికే ఆర్థిక భారం పెరిగిందన్నారు. ప్రయాణికులకు ఛార్జీలు పెంచే ఆలోచన ఏదీ లేదని స్పష్టం చేశారు. డీజిల్ బస్సులతో పోలిస్తే ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ ఖర్చు చాలా తక్కువన్నారు. ఎలక్ట్రిక్ బస్సుల వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా, నిర్వహణ వ్యయం తగ్గి.. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. రాబోయే రెండు నెలల్లో ఈ ఎలక్ట్రికల్ బస్సులు అందుబాటులోకి వస్తాయని కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు.

## కూటమి పాలనలో అవినీతి,

## డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయి: జగన్

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. పాలనలో కేవలం అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటు 10.75 శాతంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారని, ఒకవేళ అదే నిజమైతే ప్రభుత్వ ఆదాయ వృద్ధి రేటు ఎందుకు 3.22 శాతానికి పడిపోయిందని జగన్ ప్రశ్నించారు. రాష్ట్రం నిజంగానే అభివృద్ధి చెందితే, దానికి అనుగుణంగా ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ కూడా పెరగాలి కదా అని ఆయన నిలదీశారు. వైసీపీ పాలనలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్నుల ద్వారా రాష్ట్రానికి రూ. 85,922.23 కోట్ల ఆదాయం వచ్చిందని జగన్ గుర్తుచేశారు. గడిచిన రెండేళ్లలో సాధారణంగా ఉండాల్సిన 8 శాతం వృద్ధి రేటును పరిగణనలోకి తీసుకున్నా, 2025-26 నాటికి ఈ పన్నుల ఆదాయం రూ. 1,00,219.69 కోట్లకు చేరాల్సి ఉందన్నారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో వాస్తవంగా వచ్చింది కేవలం రూ. 86,552.68 కోట్లు మాత్రమేనని చెప్పారు. ఈ లెక్కల ప్రకారం అంచనాల కంటే దాదాపు రూ. 13,667 కోట్ల మేర రాష్ట్ర ఆదాయం తగ్గిపోవడాన్ని చంద్రబాబు ప్రభుత్వం 'సంపద సృష్టి' అని ఎలా పిలుస్తుందని జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు.

# రాయల్ ఎన్ ఫీల్డ్ బండెక్కిన చంద్రబాబు..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అందరినీ ఆశ్చర్యపరిచారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పర్యటనలో భాగంగా ఆయన హెల్మెట్ ధరించి, రాయల్ ఎన్ ఫీల్డ్ క్లాసిక్ 650 బైక్‌పై ఎక్కారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.వివరాల్లోకి వెళితే, ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసులు ఏర్పాటు చేసిన 'హెల్మెట్ బ్యాంక్'ను సందర్శించారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పోలీసులను అభినందించారు. అనంతరం స్వయంగా హెల్మెట్ పెట్టుకుని బైక్‌పై కూర్చుని యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర అధికారులు ఉన్నారు. అంతకుముందు, ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలోని 'స్వర ఆర్ట్ గ్యాలరీ' స్టాల్‌లో గిరిజనులు రూపొందించిన ఓవర్‌కోట్‌ను కొనుగోలు చేసి అక్కడే ధరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యమంత్రి ఇలా బైక్‌పై కనిపించడం స్థానికంగా ఆసక్తిని రేకెత్తించగా, ఈ వీడియోపై నెటిజన్లు సరదాగా స్పందిస్తున్నారు.

# నేతలు, అధికారుల పొదుపు మంత్రం

పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. కొందరు ఈ-బైక్, ఆర్టీసీ బస్సులలో ప్రయాణించారు. మరికొందరు సైకిల్ తొక్కి ఇంధన పొదుపుపై అవగాహన కల్పించారు. మంత్రి కొలుసు పార్థసారథి తన కాన్వాయ్‌లో ఒక్కటే వాహనం ఉండేలా చర్యలు తీసుకున్నారు. శనివారం ఎలక్ట్రికల్ కారులో విజయవాడ నుంచి ఏలూరు జిల్లా నూజివీడు క్యాంపు కార్యాలయానికి వచ్చారు. తన వ్యక్తిగత సిబ్బంది, గన్‌మెన్‌ను కూడా తన వాహనంలోనే తీసుకొచ్చారు. అక్కడి నుంచి స్థానిక బాపునగర్‌లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎలక్ట్రికల్ బైక్‌ను స్వయంగా నడుపుతూ వచ్చారు.

**ఆర్టీసీ బస్సులో మహిళా ఎమ్మెల్యే** గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి పొదుపు మంత్రం పాటించారు. శనివారం గుంటూరు జీటీ రోడ్డులోని తన నివాసం నుంచి సత్తెనపల్లిలోని గుజ్జర్లపూడి గ్రామానికి వెళ్లేందుకు పల్లె వెలుగు బస్సు ఎక్కారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు ఎమ్మెల్యేతో సెల్ఫీలు తీసుకొన్నారు. ఎమ్మెల్యే ఆధార్ కార్డు లేకుండా బస్సు ఎక్కడంతో టికెట్ తీసుకోవాల్సి వచ్చింది. గుజ్జర్లపూడి గ్రామంలో ఆమె దైవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**5 కి.మీ. సైకిల్‌పై కలిశెట్టి** 'సేవ్ ఫ్యూయల్.. సేవ్ ఎన్విరాన్‌మెంట్' అనే నినాదంతో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు జమ్మూ కశ్మీర్‌లో శనివారం సైకిల్ చైతన్య యాత్ర చేపట్టారు. ఐటీ, కమ్యూనికేషన్స్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు శ్రీనగర్ వెళ్లిన ఆయన.. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాజ్ బాగ్ నుంచి యూరో బ్రిడ్జి వరకు సుమారు 5 కిలోమీటర్లు స్వయంగా సైకిల్ తొక్కి ఇంధన పొదుపుపై అవగాహన కల్పించారు. స్టాండింగ్ కమిటీ సమావేశంలో అందరూ 'హ్యాట్సాఫ్.. అప్పలనాయుడు' అంటూ అభినందనలు తెలిపారు. ఇంధన పొదుపు విషయంలో ఇంతకుముందే అప్పలనాయుడు ఆదర్శంగా నిలిచారు. రెండేళ్ల కిందట ఎంపీగా గెలిచిన ఆయన పార్లమెంట్‌కు సైకిల్‌పై వెళ్లారు. దానిని ఒక అలవాటుగా చేసుకున్నారు.

**పార్వతీపురంలో సైకిల్ ర్యాలీ** స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, ఐటీడీఏ పీవో వైశాలి సైకిల్ తొక్కి ఇంధన పొదుపుపై అవగాహన కల్పించారు. పార్వతీపురం మున్సిపల్ పార్కు నుంచి పట్టణ ప్రధాన రహదారి వరకు సుమారు కిలోమీటరు మేర సైకిల్ తొక్కి అందర్నీ ఉత్సాహపరిచారు. ప్రతి ఒక్కరూ బైక్‌లకు బదులుగా సైకిళ్లు వినియోగించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. తప్పనిసరి పరిస్థితుల్లో దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు మాత్రమే వాహనాలు ఉపయోగించాలని కోరారు. ఎలక్ట్రికల్ వాహనాల వైపు మొగ్గు చూపాలన్నారు. ఇళ్లలో ఏసీలు, ఇతర విద్యుత్ పరికరాల వినియోగం కూడా తగ్గించాలని సూచించారు.



# నెదర్లాండ్స్ పర్యనటలో ప్రధాని మోడీ

ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవుతున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు. ఈయూ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యా యనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.

# పోలీసులకు లొంగిపోయిన భగీరథ

ఈరోజు కూడా బెయిల్ వస్తుందనే లాయర్లు చెబుతున్నారు. అయితే ఇంకా జాప్యం చేయడం సరికాదని అనుకున్నా. ఆ ఉద్దేశంతో మా అబ్బాయిని తీసుకొచ్చి లాయర్ల ద్వారా విచారణ కోసం అప్పగించాను. న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన నమ్మకం ఉంది. సోమవారం నాడు కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. న్యాయ వ్యవస్థపై ఉన్న గౌరవంతో ఇంకా ఆలస్యం కావొద్దని విచారణకు అప్పగించా' అని తెలిపారు. అయితే పోలీసుల కథనం మరోలా ఉంది. నార్సింగ్ పోలీస్ అకాడమీ సమీపంలో భగీరథను అదుపులోకి తీసుకున్నామని చెబుతున్నారు. అక్కడి నుంచి అతడిని పేటబషీరాబాద్ స్టేషన్‌కు తరలించామని డిసిపి రమేశ్ రెడ్డి వెల్లడించారు. అందరం చట్టాలకి లోబడి ఉండాల్సిందే. మా అబ్బాయి ఏ తప్పూ చేయలేదని పదేపదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే స్టేషన్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి మా వద్ద ఉన్న ఆధారాలను నా కుమారుడు వారి ముందుంచాడు. వాటిని చూసి కేసు కొట్టేస్తారని.. బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. అందుకే కొంత జాప్యం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమావేశం నిర్వహించిన తహశీల్దార్.




**కేసముద్రం, మే 16(నంది పత్రిక):** ముందస్తు వర్షాల సూచన, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేసముద్రం మండలంలో పిఏసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11 ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై తహశీల్దార్ అధ్యక్షతన కొనుగోలు కేంద్రాల ఇంచార్జులు, సీఈఓలు, మండల వ్యవసాయ అధికారి, ఏఈవోలు, ఐకేపీ ఏపీఎం, స్థానిక సీఐ ఆఫ్ పోలీస్, ఎస్సై అఫ్ పోలీస్, నాయబ్ తహశీల్దార్, గిర్ధవార్లు, జిపిఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధాన్యం కొనుగోలు, నిల్వ, తరలింపు అంశాలపై పలు సూచనలు చేశారు. కేసముద్రం మండలం లోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తాగునీరు, షేడ్, టెంట్, విద్యుత్ సౌకర్యం కచ్చితంగా ఉండవలెను. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి రైతు ధాన్యం కుప్పను అరైవల్ రిజిస్టర్‌లో రైతు వివరాలతో పాటు తేమశాతం కూడా నమోదు చేయవలెను. నమోదు చేసిన ధాన్యాన్ని ప్రతిరోజు తేమ శాతం చెక్ చేయాలి. తేమ 17 శాతం వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా వాహనంలో లోడ్ చేసి మిల్లుకి తరలించాలి. ట్యాబ్ ఎంట్రీలో "సన్న రకం" నమోదు చేసి "దొడ్డు రకం" మిల్లులకు పంపరాదు. అలా చేస్తే సంబంధిత సెంటర్ ఇన్‌చార్జ్‌పై చర్యలు తీసుకోబడును. ధాన్యం బరువును ఖచ్చితంగా తూకం వేయాలి. వేమెంట్ బరువు, వాస్తవ బరువు ఒకే విధంగా ఉండాలి. ఎక్కువ బరువు చూపించి తక్కువ బరువుతో బిల్లులు పంపరాదు. ప్రస్తుతం సైక్లోన్ వర్ష సూచన ప్రభావం ఉన్నందున ధాన్య నిల్వలను ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించాలి. ధాన్యం మిల్లులకు పంపే ముందు సరైన నాణ్యత ప్రమాణాలు పాటించి, సరైన ట్యాగింగ్, కాంటా ప్రక్రియ పూర్తి చేయాలి. ట్రాన్స్‌పోర్ట్ విషయంలో గ్రామంలోని అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను వినియోగించి త్వరితగతిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి. తేమ శాతం నిబంధనలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్నే మిల్లులకు పంపవలెను. తూర్పార పట్టిన తర్వాత మాత్రమే కాంటా వేయాలి. ట్రాన్స్‌పోర్ట్ సంబంధిత ఇబ్బందులు, గన్ని బ్యాగులు ఏమైనా తక్కువ, ధాన్యం తరలింపు విషయంలో ఇంకా ఎటువంటి సమస్య ఉన్నచో స్థానిక తహశీల్దార్ జి.వివేక్ కి ఫోన్ ద్వారా, వాట్స్ ఆప్ ఫోన్ నెంబర్:7995074780, సీఐ కేసముద్రం సత్యనారాయణ ఫోన్:8712667630, ఎస్సై కె.క్రాంతి కిరణ్ ఫోన్:871256954 కి తెలిపితే అవసరమైన ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాటు చేయబడునని తెలిపారు. ధాన్యాన్ని సెంటర్లలో ఎక్కువసేపు నిల్వ ఉంచకుండా వెంటనే మిల్లులకు పంపించవలెను. లో-లైయింగ్ ఏరియాల్లో ఉన్న ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు నిల్వ కాకుండా కాలువల మాదిరిగా పారతో తీయవలెను. వర్ష సూచనలు ఉన్నందున ధాన్యం కుప్పలను టార్పాలిన్‌తో సురక్షితంగా కప్పివేయవలెను. ప్రతి సెంటర్ లో కనీసం 50 టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలని తహశీల్దార్ తెలిపారు.

## ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ కీలక కమాండర్ హదాద్ మృతి

ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో గాజాలోని హమాస్ సాయుధ విభాగాధిపతి ఇజ్ అల్ హదాద్ మృతి చెందాడు. అతను మృతి చెందినట్లు హమాస్ కూడా ధృవీకరించింది. తాము చేసిన దాడుల్లో హమాస్ కీలక నేత మృతి చెందినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇజ్ అల్ హదాద్ 2023 అక్టోబర్ 7వ తేదీన జరిపిన దాడులకు సూత్రధారుల్లో ఒకరిగా పేర్కొంది. ఈ దాడుల్లో అతడి భార్య, కుమార్తె కూడా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. హమాస్ కీలక నేత మొహమ్మద్ సిన్వర్ మృతి తర్వాత ఆయన బాధ్యతలను హదాద్ తీసుకున్నాడు. ఇజ్రాయెల్ రక్షణ దళాలపై దాడులకు వ్యూహరచన చేయడంలో హదాద్ కీలకంగా వ్యవహరించాడు.

# కష్టకాలంలో చేయూతగా నిలిచిన సమ్మిగౌడ్ ఫౌండేషన్..

## నాగేంద్ర చారి కుటుంబానికి 75 కిలోల బియ్యం పంపిణీ..




**కేసముద్రం, మే 16(నంది పత్రిక):**కష్టకాలంలో చేయూతగా నిలుస్తూ, సమస్యల సమయంలో తోడు నిలిచే వారే నిజమైన మనుషులుగా నిలుస్తున్నాయని సమ్మిగౌడ్ ఫౌండేషన్ సేవలను ఉప్పరపల్లి గ్రామస్థులు అభినందించారు. కేసముద్రం మండలం లోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎటురోజు నాగేంద్ర చారి భార్య ధనమ్మ బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన విషయం తెలుసుకొని పరామర్శించి, ధనమ్మ కుటుంబ ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు కోరిన వెంటనే స్పందించిన సమ్మిగౌడ్ 75 కిలోల బియ్యాన్ని ఫౌండేషన్ అనుచరులతో స్థానిక గ్రామ వార్డు సభ్యులు, పెద్దల ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ కుటుంబానికి సమ్మిగౌడ్ ప్రత్యక్షంగా అందుబాటులో లేకపోయినా తమ వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. నాగేంద్ర చారితో పాటు ధనమ్మ కుమారులు రాజు చారి, పరిపూర్ణ చారి, శరత్ చారిలకు ఫౌండేషన్ సభ్యులు ధైర్యం చెబుతూ, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఈ సేవా కార్యక్రమం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో 8వ వార్డు సభ్యురాలు పలుస పద్మ వెంకన్న గౌడ్, 9వ వార్డ్ సభ్యులు తండా సంపత్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వెంకన్న, అడప రమేష్, నలగుర్తి ఉప్పలయ్య, కంది పాపయ్య, సత్యనారాయణ చారి, కట్ల పాపయ్య, కోమాకుల రమేష్, కంది సుధాకర్, మంద విక్రమ్, తండ రామయ్య, తండా శ్రీనివాస్, పబ్బతి సారంగం, గంట రవి, శివ తదితరులు



# అనుమానితుల ఇళ్లల్లో పోలీసుల సోదాలు

## -22 క్వాటర్ బాటిల్లు స్వాదీనం



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండల పరిధిలోని ముసలిమడుగు గ్రామంలో శనివారం క్రొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్ పోలీసు సిబ్బందితో కలసి అనుమానితుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలో కవాతు నిర్వహించారు. ఈ సోదాలలో గ్రామానికి చెందిన ఈడిగ లక్ష్మీదేవి వద్దనుంచి 22 క్వాటర్ బాటిల్లను స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. అనంతరం గ్రామస్థులకు మద్యం, నాటుసారా, ఖైనీ, గుట్కా, ఇతర చేడు అలవాట్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. గ్రామాలలో పేకాట, ఇతరత్ర అసాంఘీక కార్యకలాపాలకు ఎవ్వరు తావు ఇవ్వకూడదన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఎటువంటి అల్లర్లు, గొడవలు, ఘర్షణల జోలికి వెల్లకుండా అందరూ కలసిమెలిసీ ఉండాలన్నారు.



# నా వ్యాఖ్యలను తప్పుగా ప్రచారం చేశారు: ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల

ఏపీఎస్ఆర్టీసీని ప్రైవేటీకరణ చేస్తున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని, వాటిని నమ్మవద్దని సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు స్పష్టం చేశారు. ఈ ప్రచారంపై ఆయన శనివారం మచిలీపట్నంలో వివరణ ఇచ్చారు.

తన మాటలను పూర్తిగా వినకుండా కొందరు వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొనకళ్ల మాట్లాడుతూ.. "దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యుత్తు బస్సుల ప్రైవేటీకరణ జరిగింది. నిర్వహణ కోసం ప్రైవేటు సంస్థలకు టెండర్లు పిలిచారు. ఆ సంస్థలే పెట్టుబడి, నిర్వహణ, డ్రైవర్లను చూసుకుంటాయి. ఆర్టీసీ కేవలం కండక్టర్లను మాత్రమే ఇస్తుంది. బస్సులకు అవసరమైన ఛార్జింగ్ స్టేషన్లు, సబ్ స్టేషన్ల నిర్మాణానికి కేంద్రమే నిధులు కేటాయిస్తోంది" అని వివరించారు. మచిలీపట్నం బస్టాండులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ప్రయాణికులతో మాట్లాడానని కొనకళ్ల తెలిపారు. ఆ సమయంలో, విద్యుత్తు బస్సులను పూర్తిగా ఆర్టీసీనే నిర్వహించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారని విలేకరులు ప్రస్తావించగా, దానికి తాను ఇచ్చిన సమాధానాన్ని వక్రీకరించారని అన్నారు.

కేవలం విద్యుత్తు బస్సుల నిర్వహణ గురించి తాను మాట్లాడితే, మొత్తం ఆర్టీసీనే ప్రైవేటీకరణ చేస్తున్నట్లు చిత్రీకరించడం సరికాదని ఆయన హితవు పలికారు.

# ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన శాంతిరామ్ హాస్పిటల్ వైద్యులు




## ఐ వి సి ఫిల్టర్ ప్రక్రియ విజయవంతం శాంతిరాం హాస్పిటల్ వైద్యులు అద్భుత విజయం

**నంద్యాల సిటీ బ్యూరో మే 16 ( నంది పత్రిక )** నంద్యాలలోని ప్రముఖ శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో వైద్యులు మరో అరుదైన ఘనత సాధించారు. 40 సం" పి. నరసింహులు అనే వ్యక్తిని అత్యంత క్లిష్టమైన ప్రాణాపాయ స్థితి నుండి వైద్యులు రక్షించారు.

**కేసు వివరాలు:** పి. నరసింహులు తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బంది, కాళ్ళ వాపుతో హాస్పిటల్ లో చేరారు. వైద్యులు పరీక్షించగా, ఆయన కాళ్ళలోని లోతైన సిరల్లో రక్తం గడ్డకట్టినట్లు గుర్తించారు. ఈ రక్తపు గడ్డలు ఊపిరితిత్తులకు సరఫరా అయ్యే రక్త నాళాల్లో అడ్డుపడటం వల్లఆయన పరిస్థితి విషమించడంతోఅత్యంత క్లిష్టమైన చికిత్స కార్డియాలజీ నిపుణులు డాక్టర్ ఇ. నిఖిల్ ప్రవీణ్ డాక్టర్ టి. నిషిత రెడ్డి వారి బృందం తక్షణమే ఈ క్రింది చికిత్సలు అందించారు: థ్రోంబోలిసిస్ రక్తనాళాల్లో గడ్డకట్టిన రక్తాన్ని కరిగించడానికి అత్యాధునిక ' (ఎస్ టి కే )' ఇంజెక్షన్ ద్వారా 48 గంటలలో తక్షణ చికిత్స అందించారు.కాళ్లలో గడ్డకట్టిన రక్తం గుండెకు లేదా ఊపిరితిత్తులకు చేరకుండా ఉండటానికి శరీరంలోని ప్రధాన సిరలో అత్యంత ఖచ్చితత్వంతో ' ఐ వి సి ఫిల్టర్'ను విజయవంతంగా అమర్చారు.ఊపిరితిత్తులు, కాళ్ళ రక్తనాళాల్లో ఉన్న రక్తం గడ్డలు కరిగిపోయాయి. చికిత్స విజయవంతం కావడంతో పాటు, రోగి ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడటంతో, సరిగ్గా ఒక నెల తర్వాత అమర్చిన ఆ ఫిల్టర్ ను కూడా వైద్యులు సురక్షితంగా తొలగించారు.

**వైద్యుల సందేశం:** ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ: నరసింహులు విషయంలో థ్రోంబోలిసిస్ (ఐ వి సి) ఫిల్టర్ ప్రక్రియ ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు ఆయన గుండె పనితీరు ( ఈఎఫ్ 55-60%) సాధారణ స్థితికి చేరుకుంది," అని తెలిపారు.అత్యాధునిక క్యాథ్ ల్యాబ్ నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండటం వల్లే ఇలాంటి క్లిష్టమైన కేసులు సాధ్యమవుతున్నాయని శాంతిరామ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ పేర్కొంది. ప్రాణాపాయం నుండి బయటపడినందుకు నరసింహులు ఆయన కుటుంబ సభ్యులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.



# యోగ సాధన చేస్తే ఏకాగ్రత పెరుగుతుంది

**- యోగ సంఘం చేస్తున్న సేవలు అభినందనీయం**

**- చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందజేసిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి సుబ్బారావు**



**కర్నూలు ప్రతినిధి. మే 16 . (నంది పత్రిక ):** క్రమం తప్పకుండా చిన్నారులు ప్రతిరోజు యోగ సాధన చేస్తే ఏకాగ్రత పెరిగి చదువులో రాణించవచ్చని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అన్నారు. శనివారం శాప్,కేఎంసి ఆధ్వర్యంలో నగరంలోని ఔట్ డోర్ స్టేడియం నందు వేసవి యోగ శిక్షణ శిబిరాలలో పాల్గొన్న విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐ.వి సుబ్బారావు మాట్లాడుతూ దైనందిక జీవితంలో ప్రతి ఒక్కరూ యోగ సాధన వైపు అడుగులు వేయాలని అన్నారు.యోగేంద్ర ఇచ్చిన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ఆరోగ్యం వైపు అడుగులు వేయాలని సూచనలు చేశారు. వేసవి క్రీడా శిబిరాల్లో పాల్గొన్న చిన్నారులకు ప్రత్యేకంగా కర్నూలు జిల్లా యోగా సంఘం 30 రోజులపాటు పౌష్టిక ఆహారాన్ని అందజేయడం అభినందనీయం అన్నారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండప్ప మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనం కోసం యోగా, మెడిటేషన్ వంటివి తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ సమితి సభ్యులు నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే కర్నూలు జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్,రాష్ట్ర యోగ సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, శిక్షకులు మునిస్వామి,విజయ్ కుమార్,వ్యాయామ ఉపాధ్యాయులు దౌలత్ భాషా, చిన్న సుంకన్న తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల పట్టణాన్ని ప్లాస్టిక్ రహితంగా, ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం





## రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'లో భాగంగా గాంధీ చౌక్ మార్కెట్ బజారులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

## పాల్గొన్న మంత్రి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి మరియు మున్సిపల్ అధికారులు - ప్లాస్టిక్ ఇస్తే నిత్యావసర వస్తువులు అందించే సరికొత్త కార్యక్రమం ప్రారంభం

**నంద్యాల సిటీ బ్యూరో మే 16 ( నంది పత్రిక )** నంద్యాల పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రమైన వాతావరణంతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం నంద్యాల గాంధీ చౌక్ నందలి మార్కెట్ బజారులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ , కలెక్టర్ రాజకుమారి స్వయంగా పారిశుధ్య పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గాన్ని పచ్చదనం, పరిశుభ్రతలో రాష్ట్రంలోనే ఒక ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమన్నారు. ముఖ్యంగా మార్కెట్ బజార్ వంటి రద్దీగా ఉండే వ్యాపార ప్రాంతాల్లో వ్యాపారస్తులు, ప్రజలు చెత్తాచెదారాన్ని రోడ్లపై, డ్రైనేజీలలో వేయకుండా, మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని విజ్ఞప్తి చేశారు. వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు, నిరంతర పారిశుధ్య పనుల పర్యవేక్షణకు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. "ప్రజల భాగస్వామ్యం లేనిదే ఏ కార్యక్రమమూ విజయవంతం కాదు. 'స్వచ్ఛ ఆంధ్ర' కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం కాదు, అది మన ఇంటి బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలి" అని పిలుపునిచ్చారు.

**ప్లాస్టిక్ ఇస్తే... నిత్యావసరాలు**

సరికొత్త వినూత్న కార్యక్రమం స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 కార్యక్రమంలో భాగంగా నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ 100% నియంత్రణకై చేపట్టిన వినూత్నమైన "వేస్ట్ ప్లాస్టిక్ కొనుగోలు (మార్పిడి) కేంద్రాన్ని" మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు జిల్లా కలెక్టర్ రాజకుమారి కలిసి ప్రారంభించారు. ప్లాస్టిక్ కవర్లను కాల్చడం వల్ల, ఖాళీ స్థలాల్లో పడేయడం వల్ల పర్యావరణానికి జరిగే హానిని అరికట్టేందుకు ప్రజల సహకారంతో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని మున్సిపల్ యంత్రాంగం రూపొందించింది. ఈ కేంద్రం ద్వారా ప్రజలు తమ వద్ద ఉన్న వాడిన ప్లాస్టిక్ కవర్లను మున్సిపాలిటీ వారికి అప్పగిస్తే బహుమతులు అందజేస్తారు 1 ఖ+ ప్లాస్టిక్ కవర్లు ఇస్తే 1 ఖ+ బాంబినో సేమియా (లేదా) 1 ఖ+ చక్కెర (లేదా) 6 కోడి గుడ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యర్థాలను తీసుకొచ్చిన పలువురు పట్టణ ప్రజలకు మంత్రి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి గారి చేతుల మీదుగా చక్కెర, సేమియా ప్యాకెట్లను పంపిణీ చేశారు.

**సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి**

నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి నంద్యాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం తేదీ 16/05/2026 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞను చేయడం జరిగింది ఈ పారిశుధ్య మరియు ప్లాస్టిక్ రహిత కార్యక్రమంలో నంద్యాల పురపాలక సంఘం కమిషనర్ శేషన్న , మెప్మా పీడీ వెంకట దాస్, ఎమ్మార్వో శ్రీనివాసులు మరియు జిల్లా అధికారులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు.





# డెంగ్యూ వ్యాదిపై అవగాహన.



**బేతంచెర్ల మే16 ( నందిపత్రిక ).** శనివారం 16.05.2026 జాతీయ డెంగ్యూ పురస్కరించుకొని పట్టణ ఆరోగ్య కేంద్రం బేతంచెర్ల -3 నందు డాక్టర్ మెహతాబ్ ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధి పై ర్యాలీ నిర్వహించడం జరిగింది. బేతంచెర్ల పట్టణ ఆరోగ్య కేంద్రం నుండి కోటపేట వీధి వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ర్యాలీ నందు మలేరియా నియంత్రణ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ముఖ్యంగా మన ఇండ్ల ముందున్న మంచి నీటి తొట్టెలను పరిశీలించడం,తొట్టెల యందు దోమల లార్వాలు ఉన్నచో నీటిని పారబోయించడం మరియు దోమలు గుడ్లు పెట్టకుండా,నీటి తొట్టెలపై మూతలు ఉంచాలని ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగ్యూ వ్యాధి ఈడీస్ ఈజిప్ట్ అనే ఆడదోమ ద్వారా వ్యాప్తిస్తుంది. ఇది ముఖ్యంగా ఉదయం మరియు సాయంత్రం వేళల్లో కుడుతుంది. కావున ప్రజలు శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలని మరియు దోమతెరలు వాడాలని,దోమలు ఇంట్లోకి ప్రవేశించకుండా కిటికీలకు జాలీలను అమర్చుకోవాలని, ఇంటి ముందర వేపాకు పొగ వెయ్యాలని ప్రజలకు అవగాహన కల్పించారు. తరువాత పట్టణ ఆరోగ్య కేంద్రం నందు ఆశా కార్యకర్తలు మరియు సచివాలయ ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ఆరోగ్య అధికారి డాక్టర్ మెహతా మలేరియా నియంత్రణ అధికారి వెంకటేశ్వర్లు, ఆరోగ్య విస్తరణ అధికారి రాజామియా, హెల్త్ అసిస్టెంట్ విజయ్ కుమార్, సచివాలయ ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# రంగాపురంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ.

## ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి.

**బేతంచెర్ల మే16 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్.రంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ అబ్దుల్ అలీం,డాక్టర్ ముర్తుజావలి అధ్యర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది, మూడు పద్ధతులు పాటించటం ద్వారా డెంగును అరికట్టవచ్చును.ఇంటి పరిసరాల నీటి నిల్వలు పరిశీలించటం,దోమలు ఉత్పత్తి అయే వాటిని తొలగించడం అందరు కృషిచేయాలి, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించటం వలన దోమలు పుట్టకుండ మరియు దోమలు కుట్టకుండా ఉండుటవలన మలేరియా డెంగీ చికెన్ గన్య బోధకాలు, మెదడు వాపు వ్యాధులు ను నివారించవచ్చు, ఇంట్లో మరియు ఇంటి పరిసరాలు వారం పై బడి నీటి నిలువ లేకుండా చేయాలి మలేరియా రాకుండా దోమతేరాలు, వేపాకు పొగ మరియు దోమలు నియంత్రణ చేయు పరికరాలు వాడాలి ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి మల్లికార్జున,ఎం పి డి ఓ.పరమేశ్వర రెడ్డి పంచాయతీ కార్యదర్శులు నాగయ్య, ప్రసాద్ సూపెర్వైసర్,అబ్దుల్ గఫార్,రాజ్యలక్ష్మి,నరసింహారావు హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు, సుభాస్ బాబు, టెక్నాషియన్ సర్వేష్ ఎఎన్ఎం.సుగుణ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## త్వరలోనే మేడిన్ ఇండియా సీ-295 విమానం...

భారత రక్షణ తయారీ రంగంలో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశంలో తొలిసారిగా ప్రైవేటు రంగంలో తయారైన సీ-295 సైనిక రవాణా విమానం త్వరలోనే గగనవిహారం చేసేందుకు సిద్ధమవుతోంది. గుజరాత్‌లోని వడోదరలో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్) దీన్ని నిర్మించింది. దశాబ్దాలుగా ప్రభుత్వరంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఆధిపత్యంలో ఉన్న ఈ రంగంలోకి టాటా రాకతో కీలక మార్పు రాబోతోంది.

నంది
ఆదివారం 17 - 05 -2026

# ముందే కళాశాలలో చేరిన విద్యార్థి



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 16 :** సెలవులు ఇంకా 15 రోజులు ఉన్నప్పటికీ ముందుగానే ఓ విద్యార్థి కళాశాలలో చేరి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. బండి ఆత్మకూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదో తరగతి పాసైన విద్యార్థులు ఇంటర్మీడియట్ లో చేరాలని కళాశాల లెక్చరర్లు వారం రోజుల నుండి గ్రామాలలో విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టి ఉన్నారు. కాకనూరు గ్రామంలో కొద్దిరోజుల క్రితమే కళాశాల లెక్చరర్లు రఘునాథరెడ్డి, జయమ్మ,నజీరుద్దీన్,సురేష్, శివరామకృష్ణ చారి, బాబా ఫక్రుద్దీన్,ప్రసాద్ లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాకనూరు గ్రామానికి చెందిన జి ఎల్లయ్య అనే విద్యార్థి ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షలలో 381 మార్కులు సాధించాడు. శనివారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చి తాను కాలేజీలో చేరెందుకు వచ్చానని చెప్పాడు. అప్పటికప్పుడే కామర్స్ లెక్చరర్ ప్రసాద్ దరఖాస్తును పూర్తి చేసి ఇచ్చారు. సదరు అడ్మిషన్ దరఖాస్తును జూనియర్ అసిస్టెంట్ ఎం రవి ప్రకాష్ కు ఎల్లయ్య సమర్పించారు. సెలవు రోజుల కంటే ముందే విద్యార్థి కళాశాలలో చేరడం పట్ల లెక్చరర్లు ఎల్లయ్యను అభినందించారు. ఎల్లయ్యను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ జూనియర్ ప్రభుత్వ కళాశాలలో చేరాలని లెక్చరర్లు విజ్ఞప్తి చేశారు

# 11 లక్షల ఎరువుల అమ్మకాలు నిలిపివేత

### జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 16 :** బండి ఆత్మకూరులో 11 లక్షల విలువచేసే 65 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు ప్రకటించారు. శనివారం బండి ఆత్మకూరులో జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఓంకార ఫర్టిలైజర్స్ దుకాణంలో సరైన ధ్రువపత్రాలను సమర్పించని కారణంగా ఎరువులమ్మకాలను నిలిపివేసినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు అకస్మిక తనిఖీలో భాగంగా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు బిల్లు బుక్కులు రసీదులు నిల్వలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజను ప్రారంభం కాకముందే సాగు లేని సమయంలో నిబంధనలకు విరుద్ధంగా యూరియాను అధికంగా విక్రయించిన మూడు దుకాణాల లైసెన్సులను ఇదివరకే 15 రోజులపాటు సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. రానున్న ఖరీఫ్ సీజన్లో రైతుల అవసరాల మేరకు యూరియా, డిఏపి ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళనతో ముందస్తుగా ఎరువులు కొని నిలువ ఉంచుకోవద్దని సూచించారు. రైతులు రసాయనక ఎరువులు అధికంగా వాడటం వల్ల భూసారం దెబ్బతిని భూమిలో సూక్ష్మ పోషకాలు, సేంద్రియ కర్బనం, తక్కువగా ఉన్నదని అన్నారు. రైతులు సేంద్రియ వ్యవసాయం చేసి జీవన ఎరువులు, పచ్చిరొట్ట, ఎరువులు అయినటువంటి జీలుగ, జనుము పంటలు వరి పంటకు ముందు సాగు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నానో డీఏపీ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.



# బడి పిలుస్తోంది కార్యక్రమానికి విశేష స్పందన

**మర్రిపాడు మే 16నంది పత్రిక** : ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదును పెంచడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు చుంచులూరు పంచాయతీ లోని విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలలో చదవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించి,వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి తల్లిదండ్రుల నుంచి నుండి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి తిరుపతయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విలువలతో కూడిన నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుందని,దీనితోపాటుగా ఉచిత పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ లు,ఇతర విద్యా సామాగ్రి,మధ్యాహ్నం భోజనం,తల్లికి వందనం లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని,ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.దీనిపై తల్లిదండ్రులు స్పందిస్తూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చేరుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చుంచులూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.విజయభాస్కర్,చుంచులూరు ఎస్సీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రత్నయ్య,గంగపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్,రాజుపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి,ఉపాధ్యాయులు డి.వి. రమణయ్య,పెంచలరావు,మల్లికార్జున స్వామి,తిరుపాలు,రహిమ,ప్రసాద్,రాజేంద్ర కుమార్,శ్రీనివాసులు,సి.ఆర్.ఎం.టి కస్తూరయ్య,పూర్వ విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో గ్రూపు రాజకీయాలు వద్దు..

# ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం!





### స్థానిక ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగరేయడమే ధ్యేయం కావాలి
### కార్యకర్తలకు అండగా ఉంటా.. ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించాలి
### డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి

**నందిపత్రిక – ప్యాపిలి** గ్రామాల్లో గ్రూపు రాజకీయాలను పక్కనబెట్టి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలంతా కలిసికట్టుగా కృషి చేయాలని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ప్యాపిలి పట్టణంలోడీసీఎం ఎస్ చైర్మన్ వై నాగేశ్వరావు యాదవ్ తో పార్టీ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొన్నారు. నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించడంతో పాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర' ప్లాస్టిక్ రహిత రాష్ట్రం అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' ద్వారా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

**స్థానిక ఎన్నికల్లో సమిష్టి వ్యూహంతో ముందుకెళ్లాలి** ఈ సందర్భంగా జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. త్వరలోనే రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి ఎంతో ప్రతిష్టాత్మకమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న చిన్న చిన్న విభేదాలను, గ్రూపులను పూర్తిగా పక్కనబెట్టి, పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

“పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించేది లేదు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో, ఐక్యమత్యంతో ముందుకెళ్లాలి. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలోనూ, వార్డులోనూ టీడీపీ జెండా ఎగిరేలా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా వ్యూహాత్మకంగా ముందుకు సాగాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే మన మొదటి లక్ష్యం. రాత్రింబగళ్లు కష్టపడిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటా

మన్నారు

కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, పార్టీ కోసం ప్రాణప్రదంగా పనిచేసే వారికి స్థానిక ఎన్నికల్లోనూ, భవిష్యత్తులోనూ తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభిస్తుందని కోట్ల భరోసా ఇచ్చారు.

**ప్లాస్టిక్ రహిత సమాజంతోనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు**

భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్‌ను అందించేందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానేయాలని ఎమ్మెల్యే కోట్ల పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని, ప్రజలంతా స్వచ్ఛందంగా స్వచ్ఛాంధ్రలో భాగస్వాములు కావాలన్నారు.

చెత్త వర్గీకరణపై ఎమ్మెల్యే సూచనలు:

ఆకుపచ్చ డస్ట్‌బిన్: తడి చెత్త కోసం

నీలం డస్ట్‌బిన్: పొడి చెత్త కోసం

ఎరుపు డస్ట్‌బిన్: శానిటరీ వ్యర్థాల కోసం

నలుపు డస్ట్‌బిన్: ప్రమాదకర ఈ-వ్యర్థాల కోసం

ఇళ్లలోనే చెత్తను ఈ విధంగా వర్గీకరించి మున్సిపల్ సిబ్బందికి అందించడం ద్వారా 90 శాతం కాలుష్యాన్ని అరికట్టవచ్చని ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు.

అర్జీల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి ఆదేశం

అనంతరం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో తాగునీరు, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, వైద్య సదుపాయాలపై ప్రజల నుండి వచ్చిన అనేక వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. వీటిపై తక్షణమే స్పందించిన ఆయన, సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాలలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రేణుక, లక్క సాగరం లక్ష్మిరెడ్డి,ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, రమేష్ రెడ్డి, ఖాజాపీర్,రాజా నారాయణ మూర్తి, అంకిరెడ్డి సుదర్శన్, మధు,రాంమోహన్,

**ప్రసాద్ రెడ్డి,మధు,రామకృష్ణ,నాగేంద్ర బట్ట సత్యం,రాజశేఖర్,** రాంబాబు,రామాంజినేయులు,రమేష్ గౌడ్,ఎస్ కే వలి,కె వెంకటేష్,బర్మా శ్రీధర్, కృష్ణయ్య,ఖాంతా రావు,నేరెడుచర్ల వెంకటేష్,సుబ్బారెడ్డి, దామోదర్, కేసి మద్దిలేటి,దస్తగిరి,శివ, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.



# నారాయణపురంలో స్వర్ణాంధ్ర – స్వఛాంధ్ర





**బండి ఆత్మకూరు పల్లె నంది పత్రిక మే 16 :** ప్లాస్టిక్ వ్యర్థాలను పడేయవద్దని స్పెషల్ ఆఫీసర్ అన్నం పురుషోత్తం ప్రజలకు సూచించారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామంలో చేపట్టారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడంటే అక్కడ పడేయడం వల్ల మూగజీవాలు వాటిని తిని మృత్యువాత పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామంలోని దుకాణం దారుల అందరి దగ్గరికి వెళ్లి వారికి అవగాహన కల్పించారు. నీళ్ల ప్యాకెట్లను బయట పడేయకుండా అంగళ్ళ వద్దనే ప్రత్యేకంగా బడ్జెట్లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ప్రజలు కూడా వ్యక్తాలను పడేయకుండా గ్రామపంచాయతీ సరఫరా చేసిన బడ్జెట్లో వేసుకొని హరిత రాయబారులు గ్రామాలకు వచ్చినప్పుడు వాటిలో పడేయాలని అన్నారు. గ్రామంలోని సచివాలయం వద్ద ఉన్న నీటి తొట్టిని పరిశీలించారు. అప్పటికప్పుడు తొట్టిని పరిశుభ్రం చేయించి నీటితో నింపివేశారు. నీటి తొట్లను శు భ్రం చేసి నీటితో నింపి మూగజీవాల దాహార్తి తీర్చే విధంగా కార్యదర్శులు పనిచేయాలని సూచించారు. అనంతరం గ్రామంలోని శిల్పానగర్లో ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు అన్న విషయాన్ని గుర్తించారు. కాలనీలో గతంలో ఉన్న ఒక బోరు లో నీరు చెడిపోవడం వల్ల వైద్యశాఖ అధికారుల సూచన మేరకు బోరును మూయించి వేయడం జరిగిందన్నారు.

రెండు నెలల క్రితమే ఇదే ప్రాంతంలో అదనంగా బోరు వేయడం జరిగిందని, బోరుకు హ్యాండిల్ ఏర్పాటు చేయడంలో జాప్యం జరిగిందని అన్నారు. రెండు మూడు రోజుల్లోనే బోరుకు హ్యాండిల్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని స్పెషల్ ఆఫీసర్ పురుషోత్తం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం పంచాయతీ కార్యదర్శి శేషు కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు అవ్వాలి.




### ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.

**బీమవరం బ్యూరో చీఫ్ మే 16నంది పత్రిక** ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్లాస్టిక్ నివారణపై పాత మునిసిపల్ కార్యాలయం నుండి శనివారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో కమిషనర్ తో పాటు గ్రీనరి అండ్ బ్యూటిఫికేషన్ చైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిటిడి బోర్డు మెంబెర్ భానుప్రకాష్ రెడ్డి, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం తదితరులు పాల్గొని ప్రారంభించారు. ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే నష్టాల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర భాగంగా ప్రతి మూడవ శనివారం ఒక థీమ్ తో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 'ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్' అనే థీమ్ తో ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించి, పూర్తిగా ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యమని తెలిపారు. తిరుపతిని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వలన అనేక అనర్తాలు కలుగుతున్నాయని వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని తెలిపారు. ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులు వంటి పర్యావరణహితమైన వస్తువులను వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాదవ్, డి.ఈ లు రాజు, వెంకట ప్రసాద్, అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు.





**గ్రామీణ పేదల జీవనాధారంగా నిలిచిన మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టం కేంద్రప్రభుత్వందశలవారీగానిర్వీర్యంచేయ డానికికుట్రపూరిచర్యలుచేపడుతోంది. జిల్లాఅధ్యక్షులువీరశేఖర్ఆరోపణ**

**బద్వేల్ మే 16నంది పత్రిక :** గోపవరం మండలం బుచ్చనపల్లెగ్రామంలో“ శనివారం జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన. కూలీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు.... వి వీరశేఖర్ మాట్లాడుతూ....దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీల ఉద్యమాల ఫలితంగానే గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిందన్నారు. “పేదలకు పనైనా పెట్టండి, తిండైనా పెట్టండి” అనే నినాదంతో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జరిగిన భారీ ప్రజా ఉద్యమాల ఒత్తిడితోనే 2005లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ప్రభుత్వంపై వామపక్ష పార్టీల ఎంపీలు తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చారని, దాని ఫలితంగానే ఉపాధి హామీ చట్టం దేశంలో అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా సుమారు 20 కోట్ల మంది కూలీలు ఈ పథకంపై ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ ప్రభుత్వం ఈ చట్టాన్ని బలహీనపరచడానికి పలు మార్గాల్లో ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని చట్టబద్ధ హక్కు నుంచి కేవలం ఒక ప్రభుత్వ పథకంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని, చట్టానికి ఉన్న రాజ్యాంగ పరిరక్షణను తగ్గించే విధానాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు.మహాత్మా గాంధీ పేరు తొలగించి “ వి బిజి రాంజీ” పేరిట మార్పులు తీసుకురావడం కూడా ఆ కుట్రలో భాగమేనన్నారు. అలాగే కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం నిధులు భరించాలనే నిబంధనలు విధించడం వెనుక కూడా రాజకీయ ఉద్దేశాలే ఉన్నాయని విమర్శించారు. ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలకు ఇది భారమవుతుందని, ఫలితంగా పనులు తగ్గిపోతాయని చెప్పారు. గతంలో ఉపాధి హామీ పనుల్లో వ్యవసాయ కూలీలకు అనేక సౌకర్యాలు ఉండేవని, పనులకు అవసరమైన పనిముట్లు కూడా అందించేవారని వీర శేఖర్ గుర్తు చేశారు. పని పూర్తయిన వెంటనే కూలీల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేవని, దీంతో పేద కుటుంబాలు రోజువారీ జీవనాన్ని నెట్టుకొచ్చేవని అన్నారు. కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, నెలలు గడిచినా కూలీలకు వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం కారణంగా గ్రామీణ పేదలు అప్పుల పాలవుతున్నారని, కుటుంబ పోషణ కూడా కష్టంగా మారుతోందన్నారు.“పని చేయించిన వెంటనే కూలి ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత. కానీ ఇప్పుడు కూలీలను తిరుగులాడిస్తూ అవమానించే పరిస్థితి తీసుకొచ్చారు” అని విమర్శించారు. గ్రామ సభల అధికారాలను కూడా క్రమంగా తగ్గిస్తూ అధికార యంత్రాంగం చేతుల్లోనే పనుల నిర్ణయాలు కేంద్రీకృతం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.“ఒకప్పుడు గ్రామంలో ఏ పని చేయాలన్నా గ్రామ సభ తీర్మానం తప్పనిసరి. ఇప్పుడు అధికారులు ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎక్కడ కావాలంటే అక్కడ పనులు పెట్టే పరిస్థితి తీసుకొచ్చారు. ఇది గ్రామీణ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్య” అని అన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ6 ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకే పని చేస్తోందని, అదే సమయంలో పేదల సంక్షేమ పథకాలను కుదించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు చెందిన లక్షల కోట్ల రూపాయల రుణాలను రద్దు చేస్తూ, గ్రామీణ పేదల ఉపాధిని మాత్రం కోత పెట్టడం దారుణమన్నారు. ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచి గ్రామీణ కూలీలను కార్పొరేట్ కంపెనీలకు చౌక కార్మికులుగా తరలించే విధంగా కేంద్ర విధానాలు ఉన్నాయని ఆరోపించారు.అందుకోసం కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీలు అందురు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం చేస్తున్న పోరాటంలో ఉపాధి కూలీలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య వ్యవసాయ కార్మిక సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు, మండల నాయకులు బాల ఓబులేష్ సుబ్బరాయుడు పాల్గొన్నారు

## దేశసేవకు ప్రేరేపించేదే నిజమైన ధర్మం

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, టి.టి.డి.**



**గోనెగండ్ల . మే 16 . (నంది పత్రిక ):** ధర్మమంటే కేవలం పూజలు, వ్రతాలు మాత్రమే కాదని, మన దేశం, సమాజం, ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయాలనే బాధ్యతను కలిగించేదే నిజమైన ధర్మమని, దేశం కోసం త్యాగ భావాన్ని, ప్రజల కోసం జీవించడం నేర్పేదే సనాతన ధర్మమని, మాతృభూమిని గౌరవించని భక్తి అసంపూర్ణమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గోనెగండ్ల మండలం, వేముగోడు గ్రామంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా ఆలయ అర్చకులు మల్లిఖార్జునయ్య గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలి నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు యాగంటి ఈశ్వరరెడ్డి, హార్మోనిష్టు జి. ఈరన్న, డక్కీ మాష్టారు ఎ. వీరన్న, తబలిష్టు కె. అర్జున్, వై.రాజారెడ్డి, బి. చిన్నయ్య, రంగన్న, ఎ. వినోద్, మద్దిలేటి, సి. ఉరుకుంద, యం. లక్ష్మణ్ణ, జి.రామాంజనేయులు, రాఘవేంద్రతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# నేడు “తాలీమ్-ఏ-హునర్“ పథకం అడ్మిషన్లకు ప్రవేశపరీక్ష

**మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్య పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశం అభ్యర్థులకు “ఆల్ ది బెస్ట్” చెప్పిన మంత్రి ఫరూక్**



**అమరావతి, మే16. నంది పత్రిక:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వక్ఫ్ బోర్డు ద్వారా “తాలీమ్-ఏ-హునర్“ పథకం కింద ప్రతిభావంతులైన పేద ముస్లిం విద్యార్థులకు ఉచితంగా కార్పోరేట్ రెసిడెన్షియల్ ఇంటర్ విద్య అడ్మిషన్ల కోసం ఈనెల 17 వ తేదీ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది అందరూ అనుబంధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పగడ్బందీగా పరీక్షను నిర్వహించాలని శనివారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఆదేశించారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బిపిఎల్ ) ముస్లిం కుటుంబాలలోని పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతిభావంతులైన విద్యార్థులకు రాష్ట్రం లోని అగ్రశ్రేణి కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్యను అందించడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందేనని ఫరూక్ పేర్కొన్నారు. ప్రతిభావంతులైన అర్హులను ఎంపిక చేసేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీ, అవకతవకలు లేకుండా, ఎలాంటి ఫిర్యాదులు లేకుండా, పరీక్షను నిష్పక్షపాతంగా, విజయవంతంగా జరిగేలా చూడాలని అధికార యంత్రంగాన్ని మంత్రి ఆదేశించారు.ప్రవేశ పరీక్ష నిర్వహణ విషయంలో సిబ్బందిలో ఎవరైనా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే, క్రమశిక్షణా చర్యలతో పాటు క్రిమినల్ ప్రాసిక్యూషన్ కూడా ఎదుర్కోవలసి వస్తుందని మంత్రి ఫరూక్ హెచ్చరించారు. పేద ముస్లిం కుటుంబాలలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచితంగా కార్పోరేట్ స్థాయి ఇంటర్ రెసిడెన్షియల్ విద్యను అందించడం ద్వారా నీట్, ఐఐటీ, జేఈఈ, ఎంసెట్ తదితర పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చేయవచ్చునని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. తద్వారా పేద,మధ్య తరగతి ముస్లిం కుటుంబాలలోని విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఉన్నత విద్యారంగంలోని వివిధ విభాగాల్లో శాస్త్రవేత్తలుగా, వివిధ విభాగాల్లో పలు ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందేలా ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఫరూక్ కోరారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ప్రవేశ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను అత్యంత సమర్థవంతంగా చేసి పర్యవేక్షించాలని మంత్రి ఫరూక్ కోరారు. పరీక్ష రాసే అభ్యర్థులకు “అల్ ది బెస్ట్” చెప్పారు. “తాలీమ్-ఏ-హునర్“ పథకాన్ని రూపొందించి అమలుచేయుటకు ముందుకు వచ్చిన వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ను మంత్రి ఫరూక్ అభినందించారు.లి

## జాతీయ డెంగ్యూ దినోత్సవం 16 మే 2026“ సామాజిక భాగస్వామ్యంతో డెంగు నియంత్రణ“



**బద్వేల్ మే 16 (నంది పత్రిక):** బద్వేల్ పట్టణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోటవీధి పరిధిలోని జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా కోటవీధి వైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు ర్యాలీ చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎస్ శ్రీరామయ్య మాట్లాడుతూ ఎన్ వి బి డి సి పి కీటక జనత వ్యాధుల పైన ప్రత్యేకంగా డెంగ్యూ వ్యాప్తిని గురించి నిర్మూలించవలసిన కార్యక్రమాల గురించి తెలియజేయడం జరిగింది. డెంగ్యూ దోమలు మన ఇళ్ల పరిసరాలలో నిలువ నీటిలో పెరుగుతాయని ప్రతి శుక్రవారం కేవలం 10 నిమిషాలు కేటాయించి నీటి నిల్వలను పరిశీలించాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నీటి పాత్రలపైన తప్పనిసరిగా మూతలు పెట్టాలని డెంగు నివారణ మనందరి బాధ్యత అని తెలియజేయడం జరిగింది. ఈ వ్యాధి మంచినీటిలో పెరిగే దోమ కొట్టడం వల్ల డెంగ్యూ జ్వరం వస్తుందని దాని లక్షణాలు జ్వరము ఒళ్ళు నొప్పులు, కళ్ళు నొప్పులు తలనొప్పి శరీరం పైన ఎర్రటి మచ్చలు మూత్రంలో రక్తము రావడము లేదా పంటి చిగుర్ల నుండి రక్తస్రావం జరగడం ఇలాంటి ఇబ్బందులు ఉంటాయని కాబట్టి జ్వరం వచ్చిన వెంటనే అది ఏ జ్వరం అయినప్పటికీ తప్పనిసరిగా గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్ళితే అక్కడ డాక్టర్లు దానికి తగిన పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ జరిపి త్వరితగతిన వైద్యం చేయడం వల్ల ప్రమాదాన్ని అరికట్టవచ్చని తెలియజేయడం జరిగింది చిన్న దోమ పెను ప్రమోదం దోమతెరలు అందరూ వాడాలని దోమ కాటును నివారించుకోవాలని ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని తెలియజేయడం జరిగింది.

# “జాతీయ డెంగ్యూ దినోత్సవం“



**దోమ పుట్టకూడదు- దోమ కుట్టకూడదు జిల్లా వైద్యం, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి మల్లేష్,**

**బద్వేల్,మే 16 (నంది పత్రిక):**

బద్వేల్ మండలం తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ వి మల్లేష్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మిక జాతీయ డెంగు దినోత్సవం మరియు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము పర్యవేక్షించడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి మల్లేష్ మాట్లాడుతూ

ఈ రోజు జరుగుతున్న జాతీయ డెంగ్యూ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం మరియు లక్షణాలు:అవగాహన: డెంగ్యూ వ్యాధిని వ్యాప్తి చేసే ‘ఈడిస్ ఈజిప్టి‘దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను గురించి సిబ్బంది కి ప్రజలకు అవగాహన కలిపించాలని సిబ్బంది కి ఆదేశాల ఇవ్వడమైంది.ఆకస్మికంగా వచ్చే అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కీళ్ల మరియు కండరాల నొప్పులు, కళ్ళ వెనుక నొప్పి, మరియు చర్మంపై దద్దుర్లు రావడం దీని ముఖ్య లక్షణాలు ఉంటాయని దీని నివారణ కోసం,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని పేర్కొనడమైనది.డాక్టర్ జి రాజేష్ కుమార్ డాక్టర్ శశివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఏవైనా ఆరోగ్య సమస్యలు లేదా లక్షణాలు కనిపిస్తే, తక్షణమే వైద్యులను సంప్రదించి సలహాలు పొందలని దోమలు అభివృద్ధి అయ్యే ప్రాంతాల గురించి, వాటి నివారణ చర్యలు

గురించి, దోమ కాటు వల్ల, కలుగు డెంగ్యూ జ్వరం రాకుండా, ఉండాలంటే, ప్రజల అందరి భాగస్వామ్యం తో దోమలను అదుపు చేసి నప్పుడే దోమల ద్వారా వచ్చే వ్యాధులను నివారించ గలమని తెలియచేసారు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ ప్రతి శుక్రవారం,



ఫ్రైడే, డ్రైడే, కార్యక్రమం ప్రతి కుటుంభం

పాటిస్తే, దోమలను, అదుపు చేయవచ్చు అని తెలిపారు. , ప్రతి వక్కరు దోమకాటుకు గురి కాకుండా దోమతెరలు వాడాలని, పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, ఎటువంటి జ్వరాలు వచ్చినా వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలని, అన్ని రకాల మందులు ఉచితముగా గవర్నమెంట్ ఆసుపత్రి నందు ఇవ్వబడునని పేర్కొనడమైనది, నెలలో మూడో శనివారము స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రోగ్రాంలో కార్యక్రమమును తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జరగడం అయినది ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ కు వాడడం గురించి నష్టాలను గురించి ప్రజలకు మరియు సిబ్బందికి డాక్టర్ జి రాజేష్ కుమార్ తెలియజేయడమైనది, ఈ కార్యక్రమంలో కమ్యూనిటీహెల్త్ ఆఫీసర్ కె చంద్రావతి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## డెంగ్యూను అంతం చేయండి

**- వైద్యాధికారి మహేశ్వర్ రెడ్డి**

**గోపవరం మే 16 (నంది పత్రిక ):** దోమలను నివారించి డెంగ్యూను అంతం చేయాలని, గోపవరం వైద్య అధికారి మహేశ్వర్ రెడ్డి అన్నారు. గోపవరంలో శనివారం జాతీయ డెంగ్యూ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా, గోపవరం పీహెచ్సీ వైద్య సిబ్బంది బ్యానర్లు చేతపట్టి ,దోమ పుట్టకూడదు, కుట్టకూడదు ,పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలని, లార్వాదశలోనే దోమలను అంతం చేయాలని అంటూ, నినాదాలు చేస్తూ, పలు వీధులలో ర్యాలీ, వారి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ డెంగ్యూ వ్యాధి ఎడిస్ ఈజిప్టు అను దోమ వలన ఈ వ్యాధి వస్తుందన్నారు .ఈ వ్యాధి ప్రాణాంతకరం కావచ్చు అన్నారు .దోమ కాటుకు దూరంగా ఉంటేనే డెంగ్యూ జ్వరం రాదన్నారు. సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించి, ప్రతి ఇంటికి సర్వే నిర్వహించి లార్వా ఉన్న నీటిని పడవేస్తున్నామన్నారు. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ,వారికి శుభ్రత పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే వైద్యం 104 ,విలేజ్ హెల్త్ క్లినిక్, అవసరమైన చోట్ల మెడికల్ క్యాంపులను నిర్వహించి, మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రమాదం జరిగిన చోటికి తక్షణమే 108 సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు .ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ, ఎన్ ఎం డి గౌస్ ,హెల్త్ అసిస్టెంట్లు సుబ్బారెడ్డి, జనార్దన్ రావు, మహమ్మద్ ఖాసిం ,సుబ్బారెడ్డి, వైద్య సిబ్బంది ,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా పోరుమామిళ్లలో అవగాహన ర్యాలీ



**పోరుమామిళ్ల, మే 16: (నంది పత్రిక ):**జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ శివకృష్ణ, సబ్ యూనిట్ అధికారి టి. నరసింహారెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సాధు వెంకటేశ్వర్లు పాల్గొని డెంగ్యూ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడీస్ ఈజిప్టై అనే ఆడ దోమ ద్వారా డెంగ్యూ వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. వైరస్ సోకిన దోమ ఆరోగ్యవంతులను కుట్టినప్పుడు డెంగ్యూ వ్యాధి వస్తుందని చెప్పారు. జ్వరం వచ్చిన ఐదు రోజుల లోపు ఎన్ ఎస్ 1, డెంగ్యూ ఆర్ డి టి పరీక్షలు చేయించుకోవాలని, ఐదు రోజుల తరువాత ఎలీషా పరీక్ష చేయించుకోవాలని సూచించారు.డెంగ్యూ వైరస్ నాలుగు రకాలుగా ఉంటుందని, అవి డివిఎన్ వి -1, డివిఎన్ వి -2, డి వి ఎన్ వి -3, డి వి ఎన్ వి -4 అని వివరించారు. డెంగ్యూ హేమరేజిక్ ఫీవర్, డెంగ్యూ షాక్ సిండ్రోమ్ వంటి ప్రమాదకర పరిస్థితుల్లో రక్తంలోని ప్లేట్‌లెట్స్ తగ్గిపోతాయని, అవసరమైతే ఆసుపత్రిలో చికిత్స అందిస్తామని తెలిపారు.అనంతరం వైద్య సిబ్బంది సి హెచ్ సి నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు డెంగ్యూ వ్యాధి నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి శ్రీవిద్య, డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ చైతన్యరెడ్డి, డాక్టర్ హనీఫ్, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సాధు వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్స్ సాధు సత్యనారాయణ, బి.వి. రమణ, స్వామి రంగయ్య, సి హెచ్ సి హెడ్ నర్స్ శ్రీమతి పి. సరోజ, సిస్టర్స్, ఏఎన్ఎం లు, ఎం ఎల్ పి హెచ్ లు, ఆశా కార్యకర్తలు మరియు పోరుమామిళ్ల పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## 92వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన హైటెక్ సీడ్ ఇండియా ఉద్యోగులు




**పోరుమామిళ్ల, 16 (నంది పత్రిక):**హైటెక్ సీడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సీఈఓ డాక్టర్ సూరి సెగల్ గారి 92వ జన్మదిన వేడుకలను సంస్థ ఉద్యోగులు వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని హైటెక్ సీడ్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.డాక్టర్ సూరి సెగల్ వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతలను పరిచయం చేస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడంలో విశేష కృషి చేశారని పలువురు కొనియాడారు. ఆయన సేవలు వ్యవసాయ రంగానికి ఆదర్శప్రాయమని ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి. రామచంద్రారెడ్డి, జి. శేషారెడ్డి, ఎస్. గురువిరెడ్డి, డి. నాగేంద్ర (పిఓ), బి. నాగేంద్ర (పిఓ), సిహెచ్. మనోహర్, సిహెచ్. సత్యం , ప్రసాద్, శ్రీను, బాల నరసింహులు, వెంకటరమణ, సిహెచ్. రాము తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర... స్వచ్ఛంద కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.




**నంది పత్రిక ఆత్మకూరు....** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గ ఆత్మకూరు పట్టణంలో స్వర్ణాంధ్ర... స్వచ్ఛంద కార్యక్రమం పాత బస్టాండ్ అంబేద్కర్ స్కాచ్ నుండి గౌడ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవ హారంగా ఏర్పడి ప్రజలతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించినారు అలాగే ఆత్మకూరు మున్సిపాలిటీకి నూతన డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించి డంపింగ్ యార్డ్ కు పోయే మార్గంలో రోడ్డు సౌకర్యం ఏర్పాటుపై అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేసినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ షబానా జనసేన నాయకులు శ్రీరాములు టిడిపి సీనియర్ నాయకులు లాయర్ గోవింద్ రెడ్డి లాయర్స్ గిరిరాజు శివప్రసాద్ రెడ్డి టౌన్ అధ్యక్షుడు వేణుగోపాల్ అదలాపురం భాష స్వచ్ఛంద కార్మికులు ఆశా వర్కర్లు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా..

**వైయస్సార్ సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిలావత్ శంకర్ నాయక్**

**గిరిజన ప్రాంతాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.....**

**వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తా**

**శిల్పా రవికి జిల్లా అధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన శంకర్ నాయక్**



**నంద్యాల సిటీ బ్యూరో మే 16 ( నంది పత్రిక** రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో పర్యటించి వైయస్సార్ సిపి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిలావత్ శంకర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ ఇప్పటికీ గిరిజనులు అభివృద్ధికి నోసక ఎన్నో అవస్థలు పడుతున్నారని వారికి సరైన వసతి మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని ఉన్నారు. ప్రతి తండాలో చెంచు గుడాల్లో అధికారులు పర్యటించి వారి సమస్యలను తెలుసుకొని అభివృద్ధికి అడుగులు వేయాలన్నారు. వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రతి తండాలో పర్యటించి వారి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు అదే విధంగా రాష్ట్ర కమిటీ లో ఎస్టీ విభాగానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి , కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , రాష్ట్ర అధ్యక్షులు గుండా సురేంద్ర అలాగే నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి గత వైసిపి ప్రభుత్వ హయాంలో గిరిజనులకు సముచిత స్థానాన్ని కల్పించి గిరిజనుల అభ్యున్నతికి కృషి చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు అందర్నీ ఏకం చేసి వచ్చే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని శంకర్ తెలిపారు

# పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ పై

## మోకాళ్లపై అర్ధనగ్న నిరసన చెసిన సిపిఐ నాయకులు

### మోడీ సారు సామాన్య ప్రజల నెత్తిన గుది బండ మోపడం, సిగ్గుచేటు సిపిఐ ఆగ్రహం




**పోరుమామిళ్ల,మే 16 (నంది పత్రిక):**కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వాణిజ్య,వంట గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, వారి బృందం తో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల సిపిఐ, ఏఐటియుసి మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో నెత్తిపై గ్యాస్ సిలిండర్లు, పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలు మార్చుకోవాలని వారన్నారు.అలాగే, గ్యాస్ సిలిండర్లు,5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు పెట్రో ధరల భారం కానుకగా ఇచ్చింది. ప్రతిసారీ ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికలు ముగియగానే మరో మాట మోడీ ప్రభుత్వానికి పరిపాటిగా మారింది. ఏపీలో పెట్రోల్‌పై రూ.3.29లు, డీజిల్‌పై రూ.3.14లు, సిఎన్‌జి గ్యాస్ కిలో ధరపై రూ.2వేలు పెరిగాయి. ఇటీవలనే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను రూ.993 లు పెంచి, ప్రజలపై గుదిబండ మోపింది. ఆయా ధరల భారం ప్రత్యక్షంగా ఒకపక్క, పరోక్షంగా మరోపక్క ప్రజలపై పడుతుంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదల రవాణారంగంపై,. ప్రయాణ ఖర్చులు మరింత భారమవుతాయి. నిత్యవసర వస్తువుల ధరలతోసహా పలు వస్తువుల ఆకాశాన్నంటుతాయి. అసలే అప్పులు చేసి పంటలు సాగుచేస్తున్న రైతుల పరిస్థితి అగమ్యగోచరమవుతుంది. రెక్కాడితేగాని డొక్కాడని పేదల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుంది. ప్రజల ఆదాయం పెరగకుండా, ఖర్చు విపరీతమై అప్పుల బాధలు వెన్నాడుతాయి. పెట్రో ఉత్పత్తులపై పన్నులు, సుంకాలు తగ్గించుకోవడం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను వదలిపెట్టి, ప్రజలపై భారాలు మోపడమే లక్ష్యంగా మోడీ సర్కార్ పాలన సాగించడం విచారకరం. తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నాం.అదేవిదంగా ఆటో కార్మికులు రోజురోజుకు ఆయిల్, ఇంజన్ స్పేర్ పార్ట్స్, ఇన్సూరెన్స్, ఎఫ్ సి, ఫైనాన్స్ రేట్లు విపరీతంగా పెరిగిపోవడం వలన ఆటోల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ, ఏరియా కార్యవర్గ సభ్యులు జాకోబ్,ప్రసాద్, సఫా, పీరయ్య, మండల నాయకులు చంద్ర, నరసింహులు, అన్వర్, గోపయ్య, అధిక సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొన్నారు,

# డెంగీ నుంచి కాపాడుకుందాం





### డెంగీపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది.

**రుద్రవరం ప్రతినిధి మే 16 (నంది పత్రిక):** డెంగీ జ్వరం ఏడీస్ ఈజిప్టై(టైగర్ మస్కిటో) అనే దోమ కాటు వల్ల వ్యాప్తి చెందుతుందని ఇది ప్రాణాంతకమైన వ్యాధి అని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగశ్రీజా రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ డెంగీ జ్వరము ప్రధానంగా దోమ కాటు వల్ల సంభవిస్తుందని ఇది వచ్చిన వాళ్లకు ఆకస్మికంగా జ్వరం,విపరీతమైన కండరాలు, కీళ్ల నొప్పు లతోపాటు కళ్ళ వెనకవైపు నొప్పి, శరీరంపై ఎర్రటి దద్దుర్లు, చిగుళ్ళ నుండి రక్తస్రావం వంటి లక్షణాలు ఉంటాయన్నారు డెంగ్యూ వ్యాధి మూడు దశలుగా బయటపడవచ్చు మొదటి దశలో రోగి రక్తంలో ప్లేట్లెట్లు తగ్గినా తిరిగి సాధారణ స్థితికి చేరుకోవచ్చు.మిగతా రెండు దశలలో ఈ ప్లేట్లెట్లు బాగా తగ్గడం వలన వీరికి ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందించవలసి ఉంటుంది.ఈ స్థితిలో డెంగ్యూ వ్యాధి చాలా ప్రమాదకరమైనదిగా పరిణమిస్తుంది.కాబట్టి మనం డెంగీ భారిన పడకుండా మనలను మనం కాపాడుకోవాలంటే మన పరిసరాలలో దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.ఇందులో భాగంగా ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటిస్తూ మన ఇంటిలో ఉన్న నీటి తొట్టెలు డ్రమ్ములు మొదలగు వాటిలో ఉన్న నీటిని పారవేసి శుభ్రంగా కడిగి వాటిని ఆరబెట్టి తిరిగి తాజాగా నీరు నింపుకోవాలన్నారు. మరియు మన ఇంటి చుట్టుపక్కల పాత టైర్లు ఉపయోగంలో లేని రోళ్ళు పగిలిన గాజు సీసాలు తాగి పడేసిన టీ గ్లాసులు కొబ్బరి బోండాలు మొదలగు వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.నిలువ నీటిలో దోమలు గుడ్లు పెట్టి తమ సంతతిని వృద్ధి చేసుకుంటాయన్నారు ఈ దోమల కాటు వల్ల డెంగీతోపాటు మలేరియా చికెన్ గున్యా మెదడువాపు బోదకాలు మొదలగు ప్రమాదకర వ్యాధులు సంభవిస్తాయన్నారు.దోమలు కుట్టకుండా నిద్రించేటప్పుడు దోమతెరలు వాడాలన్నారు. తర్వాత ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆశా వర్కర్లు కలిసి గ్రామంలో డెంగీ గురించి అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో

హెల్త్ సూపర్వైజర్ రసూల్ ఫార్మసిస్ట్ నరసింహారావు ఆరోగ్య కార్యకర్త సారనాథ్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బేతంచెర్లలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.





### భారీ ర్యాలీ -- ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మాని వేయాలి. బేతంచెర్ల ఎంపీడీఓ నగర పంచాయితీ కమిషనర్.

**బేతంచెర్ల మే 16 ( నందిపత్రిక ).** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం బేతంచర్ల నగర పంచాయతీ పాత బస్టాండ్ నందు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "మూడో శనివారం" కార్యక్రమం సందర్భంగా "ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్" పై అవగాహన ర్యాలీ బేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ డి.హరి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీని బేతంచెర్ల ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్ నగర పంచాయితీ కార్యాలయం దగ్గర జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పాతబస్ స్టాండ్ భారత్ బేకరీ కూడలీలో మానవ హారం నిర్మించికార్యక్రమ ఉద్దేశించి, ప్రజలతో మమేకమై మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో మండల స్థాయి, పట్టణ స్థాయి అధికారులు, నగర పంచాయితీ పారిశుధ్య కార్మికులు, పట్టణ వ్యాపారస్తులు మరియు ప్రజలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్రమైన హానులు కలుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం భూమి, నీరు మరియు గాలిని కాలుష్యానికి గురిచేస్తోందని పేర్కొన్నారు.ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువలు మూసుకుపోవడం, జంతువులకు హాని కలగడం, ఆరోగ్య సమస్యలు పెరగడం వంటి అనేక అనర్థాలకు కారణ మవుతున్నాయని వివరించారు. కమిషనర్ హరిప్రసాద్ మాట్లాడుతూ,ప్లాస్టిక్ రహిత బేతంచర్ల కోసం మనందరం నడుం బిగించాలి. రాబోయే తరాలకు కాలుష్యం లేని వాతావరణాన్ని అందించడం మన బాధ్యత. వ్యాపారస్తులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించి, వినియోగదారులను

గుడ్డ సంచులు మరియు స్టీల్ బాక్సులు ఉపయోగించేలా ప్రోత్సహించాలి. ప్రజల సహకారంతోనే స్వచ్ఛ బేతంచర్ల సాధ్యం అవుతుంది అని తెలిపారు. అలాగే పాత బస్టాండ్ నందు చెత్త బాక్సులను ఏర్పాటు చేయడం జరిగినది.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని వ్యాపార సంస్థలు పూర్తిగా నిషేధించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడమే కాకుండా, ప్రాసిక్యూషన్ నమోదు చేసి, జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పజుల్ రెహమాన్,అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ తస్లీమా ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ మధు మరియు సచివాలయ సిబ్బంది మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో పర్యావరణ పరిరక్షణపై భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఆసుపత్రి ప్రాంగణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చడం మరియు పచ్చదనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది.ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ అధికారులు, డాక్టర్లు మరియు సిబ్బందితో పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడబోమని, ఆసుపత్రి ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుతామని ఈ సందర్భంగా అందరూ శపథం చేశారు.ఆసుపత్రిలోని క్యాస్యువాలిటీ విభాగం నుండి పేయింగ్ బ్లాక్ వరకు అధికారులు, వైద్యులు మరియు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి పచ్చదనాన్ని పెంపొందించేందుకు ఆసుపత్రి ప్రాంగణంలో డాక్టర్లు, నర్సింగ్ విద్యార్థులు మరియు శానిటేషన్ సిబ్బంది ఉత్సాహంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వరావు డాక్టర్ వెంకట రమణ డిప్యూటీ కలెక్టర్/అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం డాక్టర్ . పద్మజ , డిప్యూటీ డాక్టర్ . పద్మజ నర్సింగ్ సూపరింటెండెంట్లు మరియు నర్సింగ్ విద్యార్థినిలు, శానిటేషన్ సిబ్బంది మరియు ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# ఎరువుల విక్రయాల్లో అక్రమాలు జరిగితే చర్యలు తప్పవు





## జిల్లాలో నిబంధనలు ఉల్లంఘించిన 15 ఎరువుల దుకాణాల లైసెన్స్ ల సస్పెన్షన్ జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**ఎరువుల విక్రయాల్లో అక్రమాలు జరిగితే చర్యలు తప్పవు అని, ఎరువుల విక్రయాల్లో పారదర్శకత పాటించాలని, స్టాక్ రిజిస్టర్, ఈ-పాస్ వివరాలు సక్రమంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఎరువుల దుకాణం యాజమాన్యాలను ఆదేశించారు. శనివారం నగరంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న సూర్య ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని, బంగారు పేటలో ఉన్న శ్రీ శివ రామకృష్ణ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి యూరియా ఎరువుల నిల్వలు, విక్రయ రికార్డులు, రైతులకు సరఫరా చేస్తున్న విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీ శివ రామకృష్ణ ఎరువుల దుకాణం లైసెన్స్ ను సస్పెండ్ చేశారు. రికార్డుల్లో ఉన్న స్టాక్ కు గ్రౌండ్లో ఉన్న స్టాక్ మధ్య తేడా ఉండటంతో కలెక్టర్ ఈ షాప్ లైసెన్స్ ను సస్పెండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు ఎరువు కొనుగోలు చేసిన వెంటనే బిల్లు జారీ చేయాలని, అనంతరం అదే వివరాలను స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేసి మిగిలిన నిల్వలను స్పష్టంగా చూపించాలని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఆ రోజు జరిగిన మొత్తం అమ్మకాల వివరాలను ఈ-పాస్ యంత్రంలో కూడా నమోదు చేయాలన్నారు. రైతులకు యూరియా ను విక్రయించిన అనంతరం ఖచ్చితంగా వారి ఫోన్ నెంబర్ లను నమోదు చేయాలని కలెక్టర్ సంబంధిత షాప్ యాజమాన్యాలను ఆదేశించారు. జిల్లాలో ఈ రోజుతో కలిపి ఇప్పటివరకు 15 లైసెన్స్ లను సస్పెండ్ చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో యూరియా ఎరువుల అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. గత 3 సంవత్సరాల సగటు అమ్మకాలతో పోల్చితే ప్రస్తుత సమ్మర్ సీజన్‌లో అధికంగా యూరియా విక్రయాలు జరుగుతున్న రిటైల్ దుకాణాలను "హాట్‌స్పాట్ అవుట్‌లెట్లు" గా గుర్తించి రాష్ట్ర స్థాయి నుండి వచ్చిన ఔట్ లెట్ వివరాల ఆధారంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి, ఏప్రిల్, మే నెలలలో సాధారణంగా పంటల సాగు తక్కువగా ఉండే పరిస్థితుల్లో కూడా కొన్ని దుకాణాల్లో యూరియా అమ్మకాలు గణనీయంగా పెరగడం పై తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. గత 3 సంవత్సరాలలో ఒకటి లేదా ఒకటిన్నర టన్నుల మేర మాత్రమే విక్రయాలు జరిగిన చోట చాలా వ్యత్యాసాలతో అమ్మకాలు నమోదవుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టడం జరిగిందన్నారు. యూరియా అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు జరగకుండా నిరంతర తనిఖీలు కొనసాగిస్తామని కలెక్టర్ తెలిపారు. యూరియా విక్రయాలు, ఈ-పాస్ నమోదు, స్టాక్ బుక్, బిల్ బుక్, స్టాక్ రిజిస్టర్ వివరాలను సమగ్రంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. రైతులకు విక్రయించిన ప్రతి ఎరువు సంచిని తప్పనిసరిగా ఈ-పాస్ యంత్రంలో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. రైతుల ఆధార్ నంబర్, ఓటీపీ లేదా వేలిముద్ర ధృవీకరణ ద్వారా మాత్రమే విక్రయాలు నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కొన్ని దుకాణాలు ఫిబ్రవరిలో జరిగిన విక్రయాలను ఏప్రిల్‌లో ఈ-పాస్‌లో నమోదు చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని, ఆర్థిక సంవత్సర ముగింపు అనంతరం ఆలస్యంగా విక్రయాలను నమోదు చేయడం లాంటివి జరిగితే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో గత మూడు సంవత్సరాల సగటు విక్రయాలతో పోల్చి ఈ నెలలో అధికంగా యూరియా విక్రయాలు జరిగిన దుకాణాల వివరాలను సేకరించి 'యాక్షన్ టేకెన్ రిపోర్ట్' సిద్ధం చేయాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కు సూచించారు.

ఎక్కడ ఎక్కువగా యూరియా విక్రయాలు జరిగాయి, ఏ కారణాలతో అమ్మకాలు పెరిగాయి, రైతులకు ఎంత మేర సరఫరా జరిగింది వంటి అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. అదే విధంగా ఈ-పాస్ బిల్లులు, రైతువారీ విక్రయాల వివరాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఎరువులు వినియోగించబడేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సాలు రెడ్డి, కర్నూలు మండల వ్యవసాయ అధికారి రుఫస్, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు



## నగర పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ప్రజల సహకారంతోనే స్వచ్ఛాంధ్ర విజయవంతం
## రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా
## పట్టణ పారిశుధ్య నిర్వహణలో భాగంగా త్వరలో 91 ఈ-ఆటోలు
## జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కర్నూలు నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా తెలిపారు. శనివారం "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా వెంకటరమణ కాలనీలోని వీనస్ కాలనీ రైతు బజార్‌లో "ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్" అనే థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పాల్గొని అధికారులు, సిబ్బందితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన జ్యూట్ బ్యాగులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల సహకారం అత్యంత కీలకమన్నారు. కర్నూలు నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ విధానం అమల్లోకి వస్తే ఇంటి చెత్తను కాల్వల్లో వేయడం తగ్గి, డ్రైన్లు బ్లాక్ అయ్యే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. గత ఏడాది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి జపాన్ రోడ్ షోకు వెళ్లిన సందర్భాన్ని గుర్తుచేస్తూ, అక్కడి మేయర్ మరియు కార్పొరేషన్‌తో అవగాహన ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. జపాన్‌లో ప్రజలు పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని, అక్కడి రోడ్లు కూడా ఇళ్లంత శుభ్రంగా ఉంటాయని అన్నారు. ఆ స్థాయికి చేరుకోకపోయినా, ఆ విధంగా మన రాష్ట్రంలో అమలు చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. కర్నూలు నగర పరిశుభ్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. నగరంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వాటి నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడో శనివారం ఎంతో ప్రతిష్టాత్మకంగా "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ప్రజలు తప్పనిసరిగా పొడి చెత్త, తడి చెత్తలను వేరు చేసి ఇవ్వాలని, శానిటరీ వ్యర్థాలు మరియు ప్రమాదకర వ్యర్థాలను ప్రత్యేకంగా పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. గార్గేయపురం సమీపంలో ఎం.ఆర్.ఎఫ్ (మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ) కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. అలాగే ఐ.ఎస్.డబ్ల్యూ.ఎమ్ (ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) ప్లాంట్ త్వరలో అందుబాటులోకి వస్తుందని చెప్పారు. వెట్ వేస్ట్, డ్రై వేస్ట్ రెండింటినీ ప్రాసెస్ చేసే ఈ ప్లాంట్ ద్వారా "వేస్ట్ టు వెల్త్" లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. 15 మెగావాట్ల సామర్థ్యంతో వేస్ట్ నుంచి ఎనర్జీ ఉత్పత్తి చేసే ప్లాంట్ కూడా త్వరలో ప్రారంభం కానుందని వెల్లడించారు. నగర పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా 91 ఈ-ఆటోలను మూడు దశల్లో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న లెగసీ వేస్ట్‌లో సగానికి పైగా ఇప్పటికే తొలగించామని, మిగిలిన 5 లక్షల టన్నుల లెగసీ వేస్ట్‌ను ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. లెగసీ వేస్ట్ తొలగింపుతో పాటు ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తే భవిష్యత్తులో మళ్లీ ఈ సమస్య రాదన్నారు. ఐఎస్డబ్ల్యూఎమ్, వేస్ట్ టు ఎనర్జీ, ఎంఆర్ఎఫ్ ప్లాంట్లు పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభిస్తే వ్యర్థాల నిర్వహణలో శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కర్నూలు నగరంలో ప్రతిరోజూ ఉత్పత్తి అవుతున్న 78 ఎమ్ఎల్‌డీ లిక్విడ్ వేస్ట్‌ను కూడా సమర్థవంతంగా శుద్ధి చేసి నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, ప్రజలు తప్పనిసరిగా జూట్ బ్యాగులు లేదా రీసైకిలబుల్ మెటీరియల్‌తో తయారైన బ్యాగులను ఉపయోగించాలని కోరారు. మైక్రో ప్లాస్టిక్స్ మానవ శరీరంలోకి చేరి క్యాన్సర్, హార్మోన్ల అసమతుల్యత, దీర్ఘకాలిక ఇన్‌ఫ్లమేషన్ వంటి ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే ఈ-వేస్ట్‌ను కూడా శాస్త్రీయంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో గ్రీన్ కవర్ పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ప్రస్తుతం కర్నూలు జిల్లాలో గ్రీ కవర్ కేవలం 6 శాతం మాత్రమే ఉందని తెలిపారు. అవసరమైన స్థాయిలో గ్రీన్ కవర్ పెంచేందుకు 45 లక్షల మొక్కలు నాటేలా కార్యాచరణ రూపొందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీ గ్రూపులు, పాఠశాలలు, దుకాణాల ద్వారా ప్రజలకు మొక్కలు పంపిణీ చేసి వాటిని బాధ్యతగా పెంచేలా అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి మండలానికి ఒక "స్వచ్ఛ రథం" అందించామని, ప్లాస్టిక్, కార్డ్‌బోర్డ్, పాత బట్టలు వంటి వ్యర్థాలను ఇచ్చిన వారికి రోజువారీ అవసరాల వస్తువులు అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. "స్వచ్ఛ పథం" కార్యక్రమం ద్వారా రహదారులను పరిశుభ్రంగా ఉంచే చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక శుభ్రత యంత్రాలను అందించనున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ కార్పొరేషన్‌కు స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కర్నూలు నగరాన్ని పాట్‌హోల్ ఫ్రీ రోడ్లతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న రోడ్లన్నింటినీ గుర్తించి పనులు వేగవంతం చేస్తున్నామని చెప్పారు. వీధి దీపాల కొరతపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఎక్కడ గ్యాప్స్ ఉన్నాయో గుర్తించి అదనపు పోల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నగర సుందరీకరణలో భాగంగా పెద్ద ఎత్తున ప్లాంటేషన్ చేపడుతున్నామని, పార్కుల అభివృద్ధి పనులు కూడా కొనసాగుతున్నాయని చెప్పారు. త్రాగునీటి సమస్యలు ఎక్కడైనా ఉంటే వెంటనే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. బోర్‌వెల్స్ డీపెనింగ్, ఫ్లషింగ్ పనులు చేపడుతున్నామని, పాణ్యం నియోజకవర్గంలోని కొన్ని వార్డులకు ప్రత్యామ్నాయ దినాల్లో మాత్రమే నీరు సరఫరా అవుతోందని, ఆ సమస్య పరిష్కారానికి అమృత్ 2.0 పథకం కింద 30 ఎమ్ఎల్‌డీ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. నగరంలో గుర్తించిన 134 గార్బేజ్ కలెక్షన్ పాయింట్లను ప్రత్యేక డ్రైవ్ ద్వారా శుభ్రపరుస్తున్నామని, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్యం మరింత మెరుగుపడేలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, ఇంచార్జి కర్నూలు ఆర్డీఓ అనురాధ, మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## డా. ఎన్టీఆర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అసోసియేట్ ఎడిటర్ గా డా సింధియా శుభప్రద ఎంపిక..
### యూనివర్సిటీ కి అభినందనలు తెలిపిన అడిషనల్ డిఎంఈ & మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ...




**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అసోసియేట్ ఎడిటర్ గా కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపల్ డా. సింధియా శుభప్రద ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ యూనివర్సిటీ కి అసోసియేట్ ఎడిటర్ గా ఎంపికైన డా. సింధియా శుభప్రదకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే ఎన్నో ఏళ్లుగా కాలేజీలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ కు సంబంధించిన అన్ని విషయాలను ఎంతో చక్కగా నిర్వహిస్తున్నారని, రాబోయే కాలంలో యూనివర్సిటీ స్థాయిలో కూడా సేవలు అందించడానికి అవకాశం రావడం కర్నూలు మెడికల్ కాలేజీ కూడా గర్వకారణం అన్నారు. ఈ పదవిలో జర్నల్ ఆఫ్ డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి సంబంధించిన అన్ని రీసర్చ్ ఆర్టికల్స్ ను రివ్యూ చేసి, నాణ్యతను పరిశీలించి వాటిని అంగీకరించడం లేదా తిరస్కరించడం కు సంబంధించి ఎడిటర్ ఇన్ చీఫ్ కు సిఫారసు చేస్తారు. డాక్టర్ సింధియా శుభప్రద గతంలో కేఎంసీ ప్రిన్సిపల్ గా పనిచేసిన అడిషనల్ డిఎంఇ డా. క్రిస్టఫర్ కుమార్తె... ఆమె మాట్లాడుతూ యూనివర్సిటీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా యూనివర్సిటీకి కాలేజీకి మంచి పేరు వచ్చేలా పనిచేస్తానని తెలిపారు. అవకాశం కల్పించిన యూనివర్సిటీ వీసీ కి రిజిస్టార్ కు అభినందనలు తెలిపారు.

## సుప్రీంకోర్టు కేసుల పరిష్కారానికి - సమాధాన్ సమా రోహ్".




**కర్నూలు నంది పత్రిక బ్యూరో ....** కర్నూలు జిల్లాకు చెందిన కక్షి దారులు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్న తమ కేసులను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవడానికి సమాధాన్ సమరోహ్-2026 ఒక చక్కని వేదికంగా నిలుస్తుంది అని కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కర్నూలు మీడియేషన్ సెంటర్ ఆధ్వర్యంలో మధ్యవర్తుల సహకారంతో ఈ సెటిల్మెంట్ ప్రక్రియ నిర్వహించ బడుతుందని తెలిపారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ శనివారం నగరంలో విస్తృత ప్రచారం చేపట్టింది. లీగల్ సర్వీసెస్ సంస్థకు చెందిన ప్రత్యేక సంచార వాహనం ద్వారా నగరంలోని ప్రధాన కూడల్లు అయిన చెన్నమ్మ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, కలెక్టరేట్ ఆఫీస్ ప్రాంతాలలో కక్షి దారులకు ఈ కార్యక్రమం గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ సుప్రీంకోర్టులో కేసులు పెండింగ్లో ఉన్న జిల్లా వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న ఆగస్టు 2026 వరకు ప్రతిరోజు జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్ నందు ఈ ఫ్రీ సిట్టింగ్ మీడియేషన్ నిర్వహించబడుతుందని, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో తమ కేసులను త్వరిత గతిన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న వివాదాలకు ముగింపు పలికేందుకు ఈ ఉచిత న్యాయ సేవలు కక్షిదారులు ఉపయోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 15100, 08518-248828కు ఫోన్ చేయాలని కోరారు.

## అవయవ దాత కుటుంబానికి కంచి పరమేశ్వర రెడ్డి ఆర్థిక సాయం



**మద్రిపాడు మే 16నంది పత్రిక :** రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొంది,అవయవ దానం ద్వారా నలుగురి జీవితాలలో వెలుగులు నింపిన మద్రిపాడు మండలం ఉమ్మాయి పల్లి గ్రామానికి చెందిన పుచ్చకట్ల సుధాకర్ కుటుంబ సభ్యులను శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పి,ఇరవై వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణం తర్వాత కూడా జీవించి వుండే ఏకైక మార్గం అవయవ దానమని,వారి కుటుంబ సభ్యులు అవయవ దానానికి ముందుకు వచ్చి నలుగురు రోగులకు కొత్త జీవితాన్ని ఇవ్వడం అభినందనీయమని,సుధాకర్ ప్రాణదాతగా చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాలకుర్తి తిక్కా రెడ్డి



**మంత్రాలయం , న్యూస్** అమా వాస్యను పురస్కరించుకుని ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయం రాఘ వేంద్రస్వామి దర్శనార్థం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాలకుర్తి తిక్కా రెడ్డి శనివారం వచ్చారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘువేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గోపాలప్ప స్వామి, అనంతప్ప స్వామి, విజయరామ్ రెడ్డి, మాలపల్లి భీమన్న,చిన్న భీమ, హండే హనుమంతు ,వటప్ప నరసింహులు, తిక్క స్వామి గౌడ్ ,రామయ్య ,సున్నం రామకృష్ణ యోబు ,సుజ్ఞానం, రవి, మాధవరం అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.లి

## మృతి చెందిన టీడీపీ యువ కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తాం

### మాజీ సర్పంచ్ ఎన్. రఘునాథరెడ్డి



**మంత్రాలయం , న్యూస్ :-** గొడ కూలి మృతి చెందిన టీడీపీ యువ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని టీడీపీ నాయకులు , మాజీ సర్పంచ్ ఎన్. రఘునాథరెడ్డి అన్నారు. శనివారం ఎమ్మిగనూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతి చెందిన ఉల్లిగప్ప మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి తిమ్మాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్త బోయ పరుశరాముడు కుమారుడు ఉలిగప్ప మంత్రాలయంలో రోజువారి కూలీ పనులకు వెళ్లిన సమయంలో జరిగిన దుర్ఘటనలో గోడ కూలిపోవడంతో మృతి చెందడం ఎంతో బాధాకరం అని తెలిపారు.,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి.ఈ కష్ట సమయంలో మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

## నవోదయలో సీట్లు కైవసం చేసుకున్న బ్రిలియంట్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు.

### ప్రతిభను వెలికి తీసి ప్రయోజకులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం :- ప్రిన్సిపల్ మురళీమోహన్ మలిశెట్టి.




**శిరివెళ్ల(నంది పత్రిక) (నంద్యాల, బొమ్మల సత్రం):-** నంద్యాల పట్టణంలోని ద్వారకామయి కాంప్లెక్స్ బొమ్మల సత్రంలో వెలసినటువంటి బ్రిలియంట్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగినటువంటి నవోదయ ప్రవేశ పరీక్షల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. చిక్కుడు వెంకట లహరి, పటాన్ నాజియ బాలికలు నవోదయలో 6వ తరగతి ప్రవేశం కోసం దేశవ్యాప్తంగా జరిగినటువంటి ఎంట్రన్స్ పరీక్షల్లో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుని తమ బ్రిలియంట్ స్టాండర్డ్ మెమోరీతో బనవాసి నవోదయలో సీట్లను సుస్థిరం చేసుకున్నారు. నిష్టాతులైన అధ్యాపకులు ఉత్తమ విద్య అత్యుత్తమ క్రమశిక్షణ విలువలు విశ్వసనీయతకు బ్రిలియంట్ కోచింగ్ సెంటర్ నిలయంగా మారిందని ప్రిన్సిపాల్ మురళీమోహన్ మలిశెట్టి గారు పేర్కొన్నారు. తమ బ్రిలియంట్ కోచింగ్ సెంటర్లో ఐఐటి, నీట్, సివిల్, ఫౌండేషన్, నవోదయ, సైనిక్, ఆర్ ఎం ఎస్ వంటి ప్రవేశ పరీక్షలకు సన్నద్ధం అయ్యేవిధంగా నాలుగవ తరగతి నుండి పదవ తరగతి వరకు సిలబస్ అర్థమయ్యే పద్ధతిలో నూతన టెక్నాలజీకి అనుగుణంగా బోధిస్తున్నట్లు తెలిపారు. సాధారణ టెస్టులు మాక్ టెస్ట్ లు గ్రాండ్ టెస్టులతో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు చిన్నారుల ప్రతిభను వెలికి తీస్తున్నామని అన్నారు. పచ్చని చెట్లు ఆహ్లాదాన్ని పంచే కాలుష్య రహిత వాతావరణం రక్షణ కవచంలా క్యాంపస్ అనుభవజ్ఞులైన నిష్టాతులైన అధ్యాపకులచే విద్యాబోధనతో బ్రిలియంట్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు పలు ప్రవేశ పరీక్షల్లో జైత్ర యాత్ర కొనసాగిస్తూ విజయభావుట ఎగురవేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లను వెంటనే తగ్గించాలి:: సిపిఐ




**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారం మోపే విధంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు పెంచడానికి వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు నగర సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి నగర కార్యవర్గ సభ్యులు బిసన్న అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి లు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అమెరికా, ఇరాన్ యుద్ధ నేపథ్యంలో ప్రపంచ దేశాలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచుతా ఉంటే నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశంలో ఇవేవీ పెరగడం లేదని ప్రచారాలు నిర్వహించి తీరా ఐదు రాష్ట్రాలు ఎన్నికలు ముగిసిన వెంటనే సామాన్య, మధ్యతరగతి, ప్రజల నడ్డి విడిచే విధంగా నరేంద్ర మోడీ పెట్రోల్ పై 3.29 పైసలు డీజిల్ పైన 3.14 సిఎన్జి గ్యాస్ పైన రెండు రూపాయలు పెంచడం దుర్మార్గమన్నారు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెరుగుదల ప్రభావం నిత్యవసర వస్తువులపై నువ్వు కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు అమెరికా సామ్రాజ్యవాద చేతిలో కీలుబొమ్మయిన నరేంద్ర మోడీ అజ్ఞానం వల్ల దేశంలో ప్రజలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రధాని నరేంద్ర మోడీ తన మిత్రులైన అంబానీ ఆదానీలకు లాభాలు చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నాడు తప్ప తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజల గురించి ఏమాత్రం ఆలోచించడం లేదని వారు విమర్శించారు తన చేతకానితనాన్ని ప్రజలపై రుద్దడానికి ఇంధనం పొదుపుగా వాడాలని చెప్పడం మోడీ అసమర్థతకు నిదర్శనం అన్నారు, ఇప్పుడే సరైన ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక ప్రజలు వారి శరీర అవసరాలకు తగ్గట్టు పౌష్టికాహారం తినడం లేదని ప్రభుత్వ లెక్కలు చెప్తా ఉంటే పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు పెంచి సామాన్య, మధ్య తరగతి ప్రజల పైన మరింత భారం మోపి వారికి తినేందుకు తిండి లేకుండా చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, పెరిగిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల వల్ల నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలకు అందుబాటు లేకుండా పోతే ప్రజలు ఆహారం తినడం మానేయండి చెప్పి ప్రజల చావుకు కారకుడు అవుతాడు అని వారి మండిపడ్డారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిచి సామాన్య ప్రజలపై భారం పడకుండా ఉండాలంటే వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని వారి డిమాండ్ చేశారు లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకొని మోడీ నియంతృత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సీ మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి చంద్రశేఖర్,కె శ్రీనివాసులు, నగర కార్యవర్గ సభ్యులు గిడ్డమ్మ, భద్ర కుమారు, నల్లన్న, అన్వర్,అశోక్, నగర సమితి సభ్యులు ధనలక్ష్మి, నాగరాజు,రామాంజనేయులు గౌడ్, రామాంజి, ప్రసాదు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో లక్షలు ఖర్చుపెట్టి మొక్కలు నాటిన అధికారులు.

**మూన్నాళ్ళ ముచ్చటకే ఎండిపోయిన మొక్కలు.**

**ప్రజా ధనం వృద్ధచేస్తున్న అధికారులు.**

**వేసవికాలం లో మొక్కలు ఎవరైనా నాటుతారా.**

**వేసవి కాలంలో మొక్కలు నాటుతారు...వర్షా కాలంలో కాల్వల్లో పూడికలు మొదలుపెడతారు.**






**నంద్యాల సిటీ బ్యూరో మే 16 ( నంది పత్రిక )** నంద్యాల మున్సిపల్ అధికారులు ఏ పని చేసిన చరిత్ర సృష్టిస్తారు.సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్న చందంగా అధికారులు ఇష్టారాజ్యంగా ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారు.వేసవి కాలంలో మొక్కలు నాటడం...వర్షా కాలంలో కాల్వల్లో పూడికలు మొదలు పెట్టడం ప్రజలకు ఉపయోగం లేదు కానీ అధికారులకు మాత్రమే ఉపయోగపడుతుందని అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండు వేసవి కాలంలో ప్రజలు బయట తిరగాలన్నా ఇబ్బంది పడుతున్నారు.మార్చి,ఏప్రిల్ నెలలో ఎండలు ఏ విధంగా ఉంటాయో ఊహించుకుంటేనే వళ్ళు కాలిపోతుంది.గంట పాటు బయట తిరిగితే వడ దెబ్బకు గురవుతారు,అలాంటిది మున్సిపల్ అధికారులకు సలహా ఎవరు ఇచ్చారో ఏమో వేసవి కాలంలో లక్షలు ఖర్చుపెట్టి మొక్కలు నాటిన నెల రోజులకే వాడిపోయి దర్శనం ఇస్తున్నాయి.వివరాల్లోకి వెళితే నంద్యాలలో అడుగుపెడితే పచ్చదనం ఉండాలనే ఉద్దేశంతో మున్సిపల్ అధికారులు పట్టణంలో డివైడర్లు,పూల తోట్ల లో ఆర్భాటంగా పూల మొక్కలు నాటడం తెలిసిందే.వర్షాకాలం ప్రారంభం అయ్యే సమయంలో మొక్కలు నాటిన ప్రయోజనం ఉంటుంది.మున్సిపల్ అధికారులకు వేసవి కాలంలో మొక్కలు నాటాలని సలహా ఎవరు ఇచ్చారో అర్థం కానీ పరిస్థితి.మొక్కలకు దాదాపు 6 నుంచి 8 లక్షలు ఖర్చుపెట్టినట్టు సమాచారం.మరో వైపు మొక్కలు ఎక్కడ నుంచి తెప్పించారు,ఎన్ని మొక్కలు తెప్పించారు,ఒకొక్క మొక్క ఎంత అయింది,టెండర్ ఏమైనా పిలిచి మొక్కలు తెప్పించారు అనే వివరాలు గోప్యం.మున్సిపాలిటీలో ఏమిచేస్తున్న ,కనీసం ప్రజలకు తెలిసేవిదంగా మీడియా కు కూడా చెప్పని వైనం.పొరపాటున ఏదైనా వివరాలు ఆ ఉన్నత అధికారికి అడిగితే ఆయన ఏదో ఒక ప్రార్థన మంత్రి లా ఆ తెచ్చాం అంతే అంటూ పెడ సరి సమాధానం ఇవ్వడం ఆయనకు వెన్నుతో పెట్టిన విద్య అని చెప్పడం విశేషం.ప్రజలు కోట్లాది రూపాయలు పన్నులు కడుతుంటే సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్న చందంగా డబ్బు వృధా చేయడమే పనిగా పెట్టుకున్నట్టు ఉంది.మున్సిపల్ అధికారుల విచిత్రాలు చూస్తే మతి పోవాల్సిందే.ప్రతి ఏటా వేసవి కాలంలో మొక్కలు నాటడం...వర్షాకాలం లో కాల్వల్లో పూడికలు తీయడం ఆనవాయితీగా మారిపోయింది. మొక్కలు,కాల్వల్లో పూడిక తీత పనులకు లక్షల్లో ఖర్చుపెడుతున్నా సరైన సమయంలో చేస్తే ఉపయోగం ఉంటుంది కానీ అనవసరమైన సమయంలో చేసి డబ్బు వృథా చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.వేసవి కాలంలో చలువ పందిర్లకు కూడా ప్రతి ఏటా లక్షలు ఖర్చు చేసే కంటే ప్రతి ఏడాది ఒకొక్క ప్రాంతంలో శాశ్వత పండ్లు వేస్తే ప్రజా ధనం దుర్వినియోగం కాదని మేధావులు పేర్కొంటున్నారు.మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా ప్రజా ధనం దుర్వినియోగం చేయకుండా ఒకటికి పది సార్లు ఆలోచించి,ప్రజలు,నాయకులు,వామ పక్ష నాయకులతో చర్చించి డబ్బులు వృథా కాకుండా అభివృద్ధి చేస్తారని ఆశిద్దాం.

# జర్నలిస్టుల సమస్యల పై రాజీలేని పోరాటం






**- అర్హులైన వారందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలి**

**- ప్రమాదభీమా పునరుద్ధరించాలి**

**- జర్నలిస్టుల సంక్షేమ నిధికి నిధులు కేటాయించాలి**

**- మానిఫెస్టో లో పెట్టిన విధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి**

**- రిటైర్డ్ జర్నలిస్టులకు ఫించన్ సౌకర్యం కోసం సీఎంను కలుస్తాం**

**- వార్తలు విషయంలో విచక్షణ అవసరం**

**- తప్పుడు వార్తలు రాస్తే న్యాయస్థానాలకు వెళ్లకుండా దాడులు చేయడం తగదు**

**- రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు**

**కర్నూలు, మే 16 . (నంది పత్రిక ):**జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు అన్నారు. శనివారం నగరంలోకి ఎస్టీయూ భవన్ లో ఏపీయూడబ్ల్యూజే కర్నూలు జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఐవీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కొన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. ప్రధానంగా జర్నలిస్ట్స్ హెల్త్ స్కీం రెన్యువల్ చేయించుకోవడం జరిగిందన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రమాద భీమా పథకం పునరుద్ధరణ కోసం ఒత్తిడి తీసుకురావడం జరిగిందని, ప్రస్తుతం ఈ ఫైల్ ఫైనాన్స్ లో ఉందని, త్వరలోనే ఈ పథకం కూడా పునరుద్ధరణ అవుతుందన్నారు. 2019 కు ముందు 23,000 అక్రిడిటేషన్లు ఉంటే.. గత ప్రభుత్వం 9 వేలకు కుదించిందన్నారు. ప్రస్తుతం అక్రిడిటేషన్ కమిటీల్లో యూనియన్ల ప్రాధాన్యతను సాధించామని, 15 వేల వరకు అక్రిడిటేషన్లు సాధించామని, ఇంకా కొన్ని జిల్లాల్లో రెండు, మూడు కమిటీ సమావేశాలు కూడా ఉన్నాయని, ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. గతంలో మాదిరి అందరికీ అక్రెడిటేషన్లు వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామున్నారు. ఇటీవల ఐజేయూ 11వ ప్లీనరీ సమావేశాలకు సీఎం చంద్రబాబు వచ్చారని, 18 డిమాండ్లు ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, దీంతో సీఎం కూడా చేయడానికి అవకాశం ఉన్నవి చేయాలని మంత్రులకు, అధికారులకు సూచించారన్నారు. చజయమన్నారు. ప్రస్తుతం ప్రమాద భీమా పథకం ఫైనాన్స్ వద్ద ఉందని, జర్నలిస్టులకు ఇంటి పట్టాలపై.. రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసిందని, రానున్న ఆరేడు నెలల్లో ఇంటి పట్టా, పక్కా ఇళ్లు నిర్మాణం సమస్య పరిష్కారం అవుతుందన్నారు. గతంలో జర్నలిస్టుల సంక్షేమానికి రూ.100 కోట్లు కేటాయించిందని, గత ప్రభుత్వం ఈ పథకాన్ని అటకెక్కించిందని చెప్పారు. అలాగే మరుగున పడిన ఉత్తమ జర్నలిస్ట్ ల అవార్డుల ఎంపిక తిరిగి ఇస్తున్నారన్నారు. అర్హులైన జర్నలిస్టులు ఆన్లైన్లో దరఖాస్తులు పంపవచ్చన్నారు. జర్నలిస్ట్ కు పించన్ ఇవ్వాలని అడిగామని, ప్రభుత్వం ఏకీభవించలేదన్నారు. తమిళనాడులో రూ.15 వేలు ఇస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో.. ఎక్కువ మంది ఉండడం వల్ల ముందుకు వెళ్లలేకపోతుందన్నారు. జర్నలిజంలో 58 ఏళ్లకు రిటైర్డ్ అవుతామని,15 ఏళ్లు అనుభవం ఉన్నవాళ్లకు పింఛన్ ఇవ్వాలని కోరామన్నారు. మనపై దాడులు పెరుగుతున్నాయని, జాగ్రతగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తల ప్రభావం వల్ల నిజమైన జర్నలిస్ట్స్ పైన పడుతుందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలు త్వరగా నమ్మకండని, అవి నమ్మి వార్తలు అసలే ఇవ్వొద్దని, నిర్ధారించుకున్న తర్వాతే ఇవ్వాలని సూచించారు. జర్నలిస్టులకు రక్షణ చట్టం లేకపోవడం వల్లే దాడులు పెరుగుతున్నాయన్నారు. వార్తలు తప్పు అయితే.. న్యాయ పరంగా పోరాటం చేయాలని.. దాడులు చేయడం అన్యాయమని అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై కేసులు పెడుతున్నారని, వీటన్నిటిపైన ఉద్యమ రూపంలో ముందుకు వెళ్లాలని సూచించారు. దేశ వ్యాప్తంగా జర్నలిస్టులకు రక్షణ చట్టం రావాలని కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్నానన్నారు.



**జర్నలిస్టులకు టోపీలు పంపిణీ:** మౌర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు, యూనియన్ నాయకులకు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు తో కలసి డాక్టర్ వసీం టోపీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వసీం మాట్లాడుతూ... వార్తల సేకరణలో జర్నలిస్టులు నిత్యం బిజీగా ఉంటారన్నారు. ఈ క్రమంలో ఆరోగ్యం పట్ల కనీస జాగ్రత్తలు కూడా తీసుకోవడం లేదన్నారు. ప్రధానంగా ఎండాకాలం ఎండలు మండుతున్నాయని, తలమీద ఎలాంటి రక్షణ లేకుండా జర్నలిస్టులు క్రయాణిస్తున్నారని ఈ క్రమంలో కొందరు వడదెబ్బకు గురై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని చెప్పారు. అలా కాకుండా ఎండకు వెళ్ళేటప్పుడు టోపీలు ధరించాలని సూచించారు జర్నలిస్టుల భద్రతను దృష్టిలో ఉంచుకొని తమ ఆసుపత్రి తరుపున టోపీలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. చివరిగా ఇటీవల ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్(ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైన ఈ ఎన్ రాజును రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో

ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు ఈ.ఎన్.రాజు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు ఎన్ వెంకట సుబ్బయ్య, కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజి, రాష్ట్ర సమితి సభ్యులు భాష్యం మధు, జిల్లా సహాయ కార్యదర్శులు శివరాజ్ కుమార్, అవినాష్, నాయకులు మల్లి, హరి, రమేష్, ఏపీ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఫీ, జిల్లా అధ్యక్షుడు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని రూపొందిదాం



**- ఎ ఓ అమ్మిరున్నిసా బేగం**



**కొత్తపల్లి – నంది పత్రిక :** గ్రామీణ ప్రాంత ప్రజలు ప్లాస్టిక్ వాడకన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని రూపొందించేందుకు ప్రజలు సహకరించాలని మండల వ్యవసాయ అధికారిని అమ్మిరున్నిసా బేగం అన్నారు శనివారం మండలంలోని గువ్వలగుంట్ల గ్రామంలో 3 వ శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో గువ్వలగుంట్ల గ్రామ పంచాయతీ కి స్పెషల్ ఆఫీసర్ ఎ ఓ పాల్గొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రజలచేత ప్రతిజ్ఞ చేయించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకంని తగ్గించాలన్నారు ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామ సిబ్బంది, ప్రజలు,పాల్గొన్నారు.

# టి.జి.వి భవన్ లో తలసేమియా కేంద్రము ఏర్పాటుకు

## కోటి రూపాయల విరాళం ప్రకటన,రూ 25 లక్షల చెక్ అందజేత





**కర్నూలు అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నాం**

**ప్రజా సేవలో మా కుటుంబం ముందుంటుంది**

**పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్త**

**కర్నూలు అభివృద్ధికి ఎంపీగా కృషి చేస్తున్నా**

**క్యాన్సర్ ఆసుపత్రి " మైక్రోటామ్ " పరికరం కొరకు రూ 9 లక్షల ఎంపీ నిధులు కేటాయింపు**

**కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో**....కర్నూలు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ఉన్నామని మంత్రి టి. జి.భరత్ తలసేమియా కేంద్రం టి జి వి భవన్ లో ఏర్పాటు కు నిర్మాణ భూమి పూజ సందర్భంగా పేర్కొన్నారు.శనివారం ఉదయం కర్నూలు బ్లడ్ బ్యాంక్ ఆవరణలో దాదాపు ఒక కోటి 50 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించ తలపెట్టిన టి.జి. వెంకటేష్ భవన్ లో తల సేమియా (రక్త మార్పిడి చేయుటకు ) కేంద్రాని కి పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్త మరియు కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు భూమి పూజ నిర్వహించారు , జ్యోతి ప్రజ్వలన గావించి శిలాఫలకాన్ని సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి టి. జి.భరత్ గుప్త మాట్లాడుతూ... కర్నూలు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ఉన్నామని తెలిపారు. గెలుపు ఓటమిలకు సంబంధం లేకుండా రాజకీయాలకు సంబంధం లేకుండా కర్నూలు అభివృద్ధికి ఎల్లవేళలా మా కుటుంబం ముందుగా ఉంటుందని తెలిపారు. ఈరోజు మా తండ్రి మాజీ మంత్రి , మాజీ పార్లమెంటు సభ్యులు టి.జి.వెంకటేష్ గారి జన్మదిన సందర్భంగా ఒక మంచి పని చేయాలన్న ఉద్దేశంతో మా టి.జి. వి గ్రూప్ నుండి ఒక కోటి రూపాయల విరాళం ఈ టి జి వి భవన్ లో తల సేమియా కేంద్రానికి ప్రకటించడం మరియు అందులో భాగంగా ప్రస్తుతం 25 లక్షల రూపాయల చెక్కును కర్నూలు బ్లడ్ బ్యాంక్ కు చెందిన రెడ్ క్రాస్ సొసైటీకి అందించామని తెలిపారు. ఈ టి జి వి భవన నిర్మాణాన్ని మూడు నెలల లోగా పూర్తి చేయాలని నిర్వాహకులను మంత్రి కోరారు.మా కుటుంబం ప్రజాసేవలో భాగంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఉంటుందని ముఖ్యంగా కళ్యాణ మండపాలు,మినరల్ వాటర్ ప్లాంట్లు , క్రీడా ప్రాంగణాలు మరియు ఇప్పుడు తల సేమియా కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.సొంత నిధులతో కర్నూలు సర్వజన ఆసుపత్రిలో పలు కార్యక్రమాలు చేస్తూ కార్పొరేట్ స్థాయి ఆస్పత్రిగా మారుస్తున్నామని , మా భాగస్వామ్యంతో మరియు మెడికల్ కాలేజీ పూర్వపు విద్యార్థులతో 70 సెంట్ల స్థలం లో దాదాపు 60 కోట్ల రూపాయలతో నాలెడ్జ్ సెంటర్ భవనము ఏర్పాటు మొదలగు కార్యక్రమాలు చేస్తూ ఉన్నామని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ గోవింద్ రెడ్డి సేవ చేయాలన్న తపనతో నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్నందుకు ఆయనను అభినందిస్తున్నానని మంత్రి తెలిపారు. కర్నూలు ప్రజలు ఎల్లప్పుడూ మా కుటుంబాన్ని ఆశీర్వదించాలని కోరారు.ఈ సందర్భంగా కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కర్నూలులో తల సేమియా కేంద్రం నెల కొల్పడం శు భపరిణామం అని పార్లమెంట్ సభ్యులు పేర్కొన్నారు. మంత్రి భరత్ కుటుంబం ఆర్థిక సహాయంతో నిర్మించ తలపెట్టిన 20 పడకల టి జి వి భవన్ తల సేమియా కేంద్రం ఆంధ్రప్రదేశ్ కే కాకుండా కర్ణాటక , తెలంగాణ రాష్ట్రము ల లో తల సేమియా జబ్బు కు గురి అయిన వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా జబ్బు పడ్డ వారికి మళ్లీ మళ్లీ రక్తం అందించి వారి జీవన కాలం పొడిగించడం జరుగుతుందని తెలిపారు. మాజీ పార్లమెంటు సభ్యులు మాజీ మంత్రి టి. జి వెంకటేష్ జన్మదిన సందర్భంగా వారిని గౌరవిస్తూ కర్నూలు క్యాన్సర్ ఆసుపత్రికి అవసరమైన " మైక్రోటాం పరికరం కొనుగోలు నిమిత్తం 9 లక్షల రూపాయలు ఎంపీ నిధుల నుండి కేటాయిస్తున్నట్టు ప్రకటించారు.

కర్నూలు అభివృద్దే పరమావిదిగా ఎం.పీ. గా తాను కూడా కృషి చేస్తున్నానని తెలియజేశారు.ఈ సందర్భంగా డిఎంహెచ్వో కామేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ... రక్త దానం చాలా పవిత్రమైనదని ఒకసారి రక్త దానం చేస్తే ఆ వ్యక్తి ఒక ప్రాణాన్ని కాపాడిన వారు అవుతారని తెలిపారు. అపోహలను విడనాడి ప్రతి ఒక్కరు రక్తదానం చేస్తూ ఇతరులను కూడా రక్తదానం చేయడానికి ప్రోత్సహించాలని కోరారు.రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి , కెవి సుబ్బారెడ్డి మరియు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామచంద్ర రావు మాట్లాడుతూ ... ఈ టి జి వి భవన్ ద్వారా తల సేమియా కేంద్రం రోగులకు ఎంతో ఊరట నిస్తుందని దీనికి కారణమైన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ , డి ఎం హెచ్ ఓ కామేశ్వర ప్రసాద్ , రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేజీ గోవిందరెడ్డి , ఇంజనీరింగ్ కాలేజ్ అధినేత కె.వి.సుబ్బారెడ్డి , మెడికల్ ఆఫీసర్లు డాక్టర్లు రామచంద్రారావు , శ్రీనివాసులు , కుమారస్వామి రెడ్డి , రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు , బ్లడ్ డోనర్స్ , మాజీ కార్పొరేటర్లు మొదలగువారు పాల్గొన్నారు.

# బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి స్థాయికి మించి విమర్శలు చేయడం తగదు

### - కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూల్ నగరంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం రాజకీయాల్లో సరైన పద్ధతి కాదని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. తనపై నిరాధార విమర్శలు చేసిన బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వ్యాఖ్యలకు ఆయన ఘాటుగా స్పందించారు. చిన్న వయస్సులోనే జైలు పాలైన సిద్దార్థ రెడ్డి నీతులు చెప్పడం హాస్యాస్పదమని విమర్శించారు. ఫ్యాక్షన్ రాజకీయాలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.పార్టీలో సీనియర్ నాయకుడిగా ఎన్నో రాజకీయ పరిణామాలు చూసిన తాను, ప్రజా సమస్యలపై మాత్రమే రాజకీయాలు చేశానని తెలిపారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి విలువలతో రాజకీయాలు చేశారని, ఆ పేరును వాడుకునే అర్హత సిద్దార్థ రెడ్డికి లేదని అన్నారు. బైరెడ్డి శబరి ఎంపీ స్థాయికి ఎదిగారని, ఆ స్థాయికి చేరుకోవాలంటే ప్రజల ఆశీర్వాదం, అదృష్టం రెండూ అవసరమని చెప్పారు. రాష్ట్రాన్ని దోచుకున్న జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తూ ఇతరులపై విమర్శలు చేయడం విడ్డూరమని అన్నారు. 16 నెలలు జైలులో ఉన్న నాయకుడి కింద పనిచేస్తూ నీతులు చెప్పడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్ర స్కాం అంశాలు ప్రజలకు తెలిసిన విషయాలేనని అన్నారు.మంత్రి టీజీ భరత్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. వైశ్య సమాజానికి చెందిన భరత్ కి మంత్రి పదవి రావడం పట్ల గర్వపడాల్సింది పోయి, కుట్రపూరిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. టీజీ కుటుంబం ఎప్పుడూ అన్ని వర్గాలను సమానంగా గౌరవిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించిందని గుర్తుచేశారు.రౌడీయిజం, బెదిరింపులతో రాజకీయాలు నడవవని, కర్నూలులో అలాంటి ఆటలు సాగవని హెచ్చరించారు. కొందరి మాటలు విని మంత్రి భరత్ పై అనవసర విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. నిజంగా ప్రజాభిమానం ఉంటే ఎన్నికల్లో టికెట్ తెచ్చుకుని మంత్రి భరత్ పై పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. మంత్రి గురించి మాట్లాడే ముందు హద్దులు దాటకుండా జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు.

# ఆపరేషన్ "వజ్రప్రహార్"...

**కర్నూలు తాలుకా పియస్ పరిధిలోని అంబేద్కర్ నగర్, వెంకన్న బావి, దిన్నేదేవరపాడు ప్రాంతాల్లో మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్.**

**గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం.**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపియస్ ఆదేశాల మేరకు ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ ఐపియస్ పర్యవేక్షణలో, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆధ్వర్యంలో జిల్లాలో మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా శనివారం కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్, వెంకన్న బావి, దిన్నేదేవరపాడు ప్రాంతాల్లో పోలీసు బృందాలు తనిఖీలు చేపట్టారు. గతంలో గంజాయి మరియు ఇతర నేరాలలో పట్టుబడిన నిందితుల ఇళ్లు, అద్దె ఇళ్లు, మరియు ఖాళీగా ఉన్న భవనాల్లో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు.తనిఖీల్లో 77 మంది పోలీసు అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు. 550 ఇళ్ళను , 18 వాహనాలను తనిఖీ చేశారు. రౌడీ షీటర్లను, సస్పెక్ట్ లను విచారించారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక , చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేయించారు.సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పేర్కొన్నారు.మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు.ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ ఆపరేషన్‌లో కర్నూలు ఇన్-ఛార్జ్ డీఎస్పీ ఉపేంద్ర బాబు, కర్నూలు తాలుకా సిఐ తేజామూర్తి, కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు, కర్నూలు వన్ టౌన్ సీఐ మారుతీ శంకర్, కర్నూలు టు టౌన్ సిఐ శ్రీధర్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నిర్వహణకు గట్టి చర్యలు తీసుకోవాలి

**బ్లాక్ స్పాట్స్ పరిశీలన యాత్ర ద్వారా బస్సు లో ప్రయాణించి బ్లాక్ స్పాట్స్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, సంబంధిత శాఖల అధికారులు**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో**....జిల్లాలో గుర్తించిన 19 బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నిర్వహణకు గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పంచలింగాల టోల్‌గేట్ నుండి నిర్వహించిన "బ్లాక్ స్పాట్స్ పరిశీలన యాత్ర" లో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొని యాత్ర బస్సును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పంచలింగాల టోల్‌గేట్ నుండి వెల్దుర్తి వరకు కలెక్టర్, ఎస్పీ పోలీసు, రవాణా, ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి బస్సులో ప్రయాణించి, నేషనల్ హైవే 44 పైన ప్రమాదాలకు కారణం అవుతున్న 9 బ్లాక్ స్పాట్లు, ఎన్ హెచ్ 40 పైన రెండు బ్లాక్ స్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా బ్లాక్ స్పాట్స్ వద్ద సైన్ బోర్డ్ లు, సోలార్ బ్లింకర్స్, లైటింగ్, నో పార్కింగ్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్, సర్వీస్ రోడ్ ల వద్ద రైలింగ్ ల ఏర్పాటు వంటి షార్ట్ టర్మ్ లో చేయదగిన పనులను ఒక నెలలోపు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. దీర్ఘకాలిక పనులకు సంబంధించి వెంటనే టెండర్లు పిలిచి పనులను ప్రారంభించేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సంతోష్ నగర్ రహదారి లో పారిశుధ్యం లోపించిందని, అలాగే రోడ్డు ఇరువైపుల మొక్కలను పెంచాలని నగరపాలక కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. కృష్ణానగర్ హంద్రీ బ్రిడ్జి, ఐటీసీ బ్రిడ్జి ప్రాంతాల్లో సోలార్, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. బళ్లారి చౌరస్తా సమీపంలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో పెట్రోలింగ్ వాహనం ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...నగరంలో గుర్తించిన 19 బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాల నివారణకు షార్ట్‌టర్మ్, లాంగ్‌టర్మ్ ప్రణాళికలతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ, పోలీసు శాఖ అధికారులతో కలిసి సంయుక్తంగా పరిశీలనలు నిర్వహించి, తక్షణ ప్రమాద నివారణ చర్యలతో పాటు వంతెనలు, ఫ్లైఓవర్లు వంటి దీర్ఘకాలిక అభివృద్ధి పనులపై ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. సాయంత్రం, రాత్రి వేళల్లోనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని గణాంకాలు సూచిస్తున్నాయని, ఓవర్‌స్పీడ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్, హెల్మెట్ వినియోగం లేకపోవడం, సీట్‌బెల్ట్ ధరించకపోవడం, నిద్రమత్తులో డ్రైవింగ్ వంటి నిర్లక్ష్యాలే ప్రధాన కారణాలని తెలిపారు. ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూడ రాష్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి ఉల్లంఘనలు ప్రమాదాలకు దారితీస్తున్నాయని తెలిపారు. దీర్ఘకాలం విరామం లేకుండా వాహనాలు నడపడం కూడా ప్రమాదాలకు కారణమవుతోందని, ముఖ్యంగా జిల్లా ప్రవేశ ప్రాంతాల్లో వాహనదారులను ఆపి ముఖాన్ని నీటితో కడుక్కొని , టీ, తాగునీరు అందించే చర్యల ద్వారా ప్రమాదాల నియంత్రణకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. డ్రైవింగ్ సమయంలో నిద్రమత్తు అనిపిస్తే వెంటనే వాహనాన్ని ఆపి విశ్రాంతి తీసుకున్న తర్వాతే ప్రయాణం కొనసాగించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటూనే ప్రజల్లో అవగాహన పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని జ ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో (ఇంచార్జి) అనురాధ, జిల్లా రవాణా శాఖ అధికారి శాంతకుమారి, ఆర్ అండ్ బి ఎస్.ఈ మహేశ్వర రెడ్డి, నేషనల్ హైవేస్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# పరివర్తన లైఫ్ సెంటర్‌లో బోర్వెల్, నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో మే 16 ( నంది పత్రిక )** నంద్యాల ఎస్.ఆర్.బి.సి ప్రాంతంలో గల 'పరివర్తన లైఫ్ సెంటర్'లో ఎయిడ్స్ బారిన పడిన చిన్నారుల కోసం ప్రముఖ కాంట్రాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి నేతృత్వంలోని "ఎమ్.ఆర్. రెడ్డి చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు సేవా కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఘనంగా ప్రారంభించారు. అనంతరం నూతనంగా నిర్మించిన బాలికల వసతి గది, గంటకు 250 లీటర్ల సామర్థ్యం గల ఆర్.ఓ వాటర్ ప్లాంట్ మరియు మోటార్‌తో కూడిన బోర్వెల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సమాజంలో అత్యంత ఆదరణ కరువైన ఎయిడ్స్ ప్రభావిత చిన్నారులను చేరదీసి, వారికి అండగా నిలచిన పరివర్తన లైఫ్ సెంటర్ అధినేత అబ్రహం లింకన్ మరియు వారి సతీమణి ని అభినందించడం జరిగింది . ప్రభుత్వంతో పాటు ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల సమాజంలో మార్పు వస్తుందని పేర్కొన్నారు. ఎమ్.ఆర్. రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరఫున పిల్లల తాగునీటి అవసరాల కోసం ఆర్.ఓ ప్లాంట్, బోర్వెల్ మరియు వసతి గదిని ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ రవీంద్రనాథ్ గారి ఉదారతను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా సంస్థలకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుందని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు. అనంతరం చిన్నారిలకు నూతన వస్త్రాలను బహుకరించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధినేత రవీంద్రనాథ్ రెడ్డి , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , పరివర్తన లైఫ్ సెంటర్ అధినేత అబ్రహం లింకన్ , యంగ్ ప్రొఫెషనల్ చెన్నయ్య, అనుపూరు ఈశ్వర్ , షాకీర్ , షబ్బీర్, అక్బర్ , రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల చైర్మన్ పర్లా దస్తగిరి , 38 వార్డ్ టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గ రాముడు, మహేష్ స్థానిక నాయకులు, పరివర్తన లైఫ్ సెంటర్ నిర్వాహకులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.






# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - సచివాలయాల సచివాలయాల డిప్యూటీ ఎంపిడిఓ కె.పి.ఆర్.శర్మ

**కొత్తపల్లి - నంది పత్రిక:** ఆరోగ్య సమస్య లు తలెత్తకుండా ఉండేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సచివాలయాల డిప్యూటీ ఎంపిడిఓ కె.పి.ఆర్.శర్మ సూచించారు శనివారం మండలంలోని ముసలి మడుగు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి కె.పి.ఆర్.శర్మ మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముసలి మడుగు గ్రామ పంచాయతీని సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామము లో నీటి సమస్య లేకుండా చూసుకోవాలి అని మరమ్మతులు ఉంటే సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకెళ్ళి త్వరగా సమస్యలు పరిష్కరించాలని మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయించ వలెనని మరియు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అలాగే ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఆరోగ్యము గ జీవించాలి అంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు. సదరు కార్యక్రమంలో స్వర్ణ గ్రామ అభివృద్ధి అధికారి రాఘవేంద్ర, సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు శ్రీ రహీమ్ ఖాన్ పాల్గొన్నారు.



## కల్లూరు వార్డుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి

### పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** నగర పరిధిలో ఉన్న కల్లూరు వార్డుల అభివృద్ధికి నగరపాలక అధికారులు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి సూచించారు. శనివారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి నగరపాలక అధికారులతో సమావేశం నిర్వహించారు. కల్లూరు వార్డుల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్ సమస్యలు, ప్రజల అవసరాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వార్డుల వారీగా కాకుండా జనాభా ప్రాతిపదికన నిధులను కేటాయించడం ద్వారా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు సమర్థవంతంగా అందించవచ్చని పేర్కొన్నారు. పార్కు స్థలాలకు ఫెన్సింగ్ వేసి వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉందని, 340 సి రహదారి విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే చెక్‌పోస్ట్ నుండి సఫా కళాశాల వైపునకు నగరపాలక పరిధిలో వరకు డ్రైన్ నిర్మాణానికి తక్షణమే నిధులు కేటాయించాలని సూచించారు. శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా వేగంగా పూర్తి చేయాలని, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి ప్రతిరోజూ నీటి సరఫరా జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వేసవి దృష్ట్యా బోర్లు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. అదేవిధంగా అధ్వానంగా ఉన్న రహదారులపై కనీసం గ్రావెల్ రోడ్లు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. విద్యుత్ దీపాల మరమత్తులు, స్తంభాల మార్పునకు చర్యలు తీసుకోవాలని సూచించారు.కల్లూరు వార్డుల్లో సమస్యలు అధికంగా ఉన్నందున అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, మేనేజర్, ఆర్వో జూనైద్, ఇంచార్జ్ సిటీ ప్లానర్ వై.వి. వెంకటరమణ, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు పాల్గొన్నారు.

## పేద మహిళ జీవన ఆధారం అయిన బంకును తొలగించటం అన్యాయం.. సిపిఐ

### బనగానపల్లె ఆర్టీసీ డిపో మేనేజర్ పై కేసు నమోదు చేయాలంటూ పోలీసులకు పిర్యాదు





**బనగానపల్లె మే 16నందిపత్రిక** ఏ ఆధారం లేని పేద మహిళ వెంకటలక్ష్మి గత 20 సంవత్సరాలు గా ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన చిన్న బంకు వేసుకొని జీవనం సాగిస్తున్నది అయితే బనగానపల్లె ఆర్టీసీ డిపో మేనేజర్ ఆ మహిళ బంకు ను నిర్దాక్షిణముగా తొలగించి ఆమెకు జీవన ఆధారం లేకుండా చేసారంటు శనివారం సిపిఐ ఆధ్వర్యంలో బనగానపల్లె ఆర్టీసీ డిపో ముందు నిరసన తెలిపారు.అనంతరం మహిళతో ఏ వెంకట లక్ష్మితో సి ఐ మంజునాథ రెడ్డి కి ఫిర్యాదు చేయించారు. కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భార్గవ్ సిపిఐ మండల కార్యదర్శి శివయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రి స్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సమస్యను వివరిస్తూ బనగానపల్లె పట్టణంలో ఈద్గానగర్ వాసి అయిన ఏ వెంకటలక్ష్మి బనగానపల్లె ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన అనారోగ్యంతో ఏ పని చేతకాక బీడీ బంకు వేసుకొని గత 20 సంవత్సరాలుగా వ్యాపారం చేసుకొని జీవిస్తున్నారు. ఆమెకు ఇద్దరు పిల్లలు వారు కూడా వారి వేరే ప్రాంతంలో జీవిస్తున్నారు ఏ ఆధారం లేని ఆమెకు బస్టాండుకు వెళ్లే బస్సులకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా జీవిస్తుంటే ఆర్టీసీ డిఎం శశిభూషణ్ శర్మ ఆర్టీసీ ఏఎం శ్రీధర్ ఇరువురు బాధిత మహిళను ఆర్టీసీ డిపో కార్యాలయంలోకి పిలిచి మాకు రెండు లక్షలు ఇస్తే నీ బంకు పెట్టిస్తాం లేదంటే నీ చేతనైనది చేసుకో అని చెప్పి బాధిత మహిళను బెదిరించడం జరిగింది బాధిత మహిళ బంకు తీసేసి దాదాపుగా ఎనిమిది నెలలు అవుతుంది అయినా అనేక విధాలుగా ఆర్టీసీ డిఎం,ఏఎం బాధిత మహిళాను బూతులు తిట్టి ఏమాత్రం కనికరం లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని గత మూడు రోజుల క్రిందట ప్రభుత్వ స్థలం అయినా ఏ ఆధారం లేని ఆమె బ్రతుకుతెరువు కోసం బీడీ బంకు వేసుకుంటే అర్ధరాత్రి ఏ మాత్రం సమాచారం ఇవ్వకుండా బంకును తొలగించి ఎక్కడో కాలవ కట్ట పైన బంకును ముక్కలు ముక్కలుగా చేసి పారవేయడం శోచనీయం అన్నారు.దాదాపు ఆ బంకు విలువ రెండు లక్షల రూపాయలు ఉంది ఆ నష్టం జరిగిందని దీనికి అంతటి కారణం ఆర్టీసీ డిపో మేనేజర్ శశిభూషణ్ శర్మ అడిగిన 2 లక్షల రూపాయల లంచం ఇవ్వలేదని కుట్రతో బాధిత మహిళను మానసికంగా ఇబ్బందులు గురిచేస్తున్నారు కావున బాధిత మహిళతో కలిసి బనగానపల్లె సిఐ మంజునాథ్ రెడ్డి కి కలిసి పిర్యాదు ఇవ్వడం జరిగిందని తెలిపారు.సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు సంజీవులు జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి మండల సమితి సభ్యులు శివ నాగయ్య రవి కొలిమిగుండ్ల మండల కార్యదర్శి సూర్యనారాయణ అవుకు శాఖ కార్యదర్శి నాగాంజనేయులు వందలాదిమంది కార్యకర్తలతో మహిళలతో తదితరులు నిరసనలో పాల్గొన్నారు

## అధ్వానంగా తయారైన రహదారి పట్టించుకోని అధికారులు ..?





**మహానంది మే 16 (నంది పత్రిక):-** మహానంది మండలం అబ్బీపురం గ్రామం నుంచి కృష్ణనంది అధ్వానంగా తయారయింది.నవనంది క్షేత్రాలలో ఒకటైన కృష్ణనంది (విష్ణునంది)కి వివిధ వాహనాల్లో భక్తులు,వ్యవసాయ పనుల నిమిత్తం నిత్యం రైతులు ఈ రహదారి గుండానే రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు.ముఖ్యంగా కార్తీక మాసం,మాఘ మాసం,మహాశివరాత్రి పర్వదినాల్లో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు కృష్ణనంది క్షేత్రానికి తరలివస్తూ ఉంటారు.ఎప్పుడో పుష్కరకాలం నాడు వేసిన రోడ్డు,ఇప్పటివరకు కనీసం మరమ్మత్తులు కూడా నోచుకోలేదని ప్రయాణికులు,రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిని బాగు చేయాలని కోరుకుంటున్నారు.

## అనధికార లేఅవుట్లపై కఠిన చర్యలు తప్పవు

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరిక

### 'ఎల్ఆర్‌యస్ మేళా'కు విశేష స్పందన

### ప్రక్రియ పూర్తి చేసుకోకపోతే అనధికార లేఅవుట్లుగానే గుర్తింపు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగర పరిధిలో ఉన్న అనధికార లేఅవుట్లపై కఠిన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. శనివారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో రెండో రోజు 'ఎల్ఆర్‌యస్ మేళా' నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ మేళాకు దరఖాస్తుదారుల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అనధికార లేఅవుట్ల యజమానులు తప్పనిసరిగా ఎల్ఆర్‌యస్ ప్రక్రియ పూర్తి చేసుకుని తమ లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు. ప్రక్రియ పూర్తి చేయకుండా వదిలేస్తే ఆయా లేఅవుట్లు అనధికార లేఅవుట్లుగానే పరిగణించబడతాయని స్పష్టం చేశారు. ఇప్పటికే వాటిపై కఠిన చర్యలు ప్రారంభించామని, ఇందులో ఎలాంటి ఒత్తిడులకు తలొగ్గేది లేదని తెలిపారు. నగర అభివృద్ధి, ప్రణాళికాబద్ధమైన నిర్మాణాలు, ప్రజా సౌకర్యాల విస్తరణ కోసం లేఅవుట్ల క్రమబద్ధీకరణ ఎంతో అవసరమన్నారు. అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ పూర్తిచేసుకున్న తర్వాతే తదుపరి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.శుక్రవారం, శనివారం నిర్వహించిన మేళాలో 39 మందికి ప్రొసీడింగ్స్ జారీ చేయగా, తద్వారా కార్పొరేషన్‌కు రూ.36 లక్షల ఆదాయం సమకూరినట్లు వెల్లడించారు. అలాగే షార్ట్‌ఫాల్ ఉన్న దరఖాస్తులకు అవసరమైన పత్రాలు సమర్పించాలని 466 మందికి ఇంటిమేషన్ ఇచ్చామని తెలిపారు. ఫీజులు చెల్లించి దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని మరో 424 మందికి సమాచారం అందించినట్లు చెప్పారు. కాబట్టి దరఖాస్తుదారులు జాప్యం చేయకుండా వెంటనే ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సిటీ ప్లానర్ వై.వి. వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శనేశ్వర జయంతి



**కర్నూలు ప్రతినిధి. మే 16 . (నంది పత్రిక ):,** శనేశ్వర జయంతి మరియు అమావాస్య మూడు పర్వదిన కార్యక్రమం పురస్కరించుకొని పవిత్ర తుంగభద్ర నది తీరాన గీతా ప్రచార ధామం ప్రక్కన వెలసిన శ్రీ శనీశ్వర స్వామి దేవాలయంలో ఉదయం నుండి వేలాది మంది భక్తుల సమక్షంలో స్వామివారి అభిషేక కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి కర్నూల్ నగరంలో ఉన్న పెద్ద పెద్ద వ్యాపారస్తులు అధికారులు రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారికి తమ స్వహస్తాలతో తైలాభిషేకం చేసి అనంతం తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి దేవస్థానం అధ్యక్షులు రమణ ,ఇల్లూరు రమణ గసింహాద్రి రమేష్ దేవస్థాన ప్రధాన అర్చకులు రంగస్వామి ,మహాబలేష్ సజ్జనార్మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం ...

### కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.2026 జనవరి 1 నుండి మే 15 వ తేదీ వరకు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఈ - చలనాలు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.ఈ క్రింది విధంగా ఓవర్ స్పీడ్ చేసిన 3,300 మంది పై ,హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన 2,683 మంది పై , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన 906 మంది పై ఈ - చలాన్ జరిమానాలు నమోదు చేశారు. 3,383 డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు, 6,534 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

## తైవాన్‌పై మాట మార్చిన ట్రంప్

తైవాన్ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది తమకు కష్టమైన సమస్యేనని వెల్లడించారు. భౌగోళికంగా ఆ ప్రాంతం తమకు చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. తైవాన్ అంశం క్లిష్టమైన సమస్యే. ఈ ద్వీపం.. చైనాకు కేవలం 95 కిలోమీటర్ల దూరంలో ఉండగా, అమెరికాకు మాత్రం 15 వేల కి.మీ.కు పైగా దూరంలో ఉంది. సుదూర ప్రాంతం కారణంగా మేం వేగంగా స్పందించడం కష్టమే. చైనా చాలా శక్తిమంతమైన, పెద్ద దేశం కూడా. ఉద్రిక్తతల విషయంలో చైనా, తైవాన్‌లు సంయమనం పాటించాలి అని ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ట్రంప్ చెప్పారు. వారి స్వాతంత్ర్య ఆకాంక్షల కోసం అంతదూరం ప్రయాణించి మేం యుద్ధం చేయాలని అనుకోవడం లేదన్నారు. చైనా పర్యటన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తైవాన్ సమస్యను సరిగ్గా పరిష్కరించకపోతే.. అమెరికా-చైనా మధ్య ఘర్షణ తలెత్తే ప్రమాదం ఉందని ట్రంప్‌నకు జిన్‌పింగ్ స్పష్టం చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.

## ముస్లిం పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ అవకాశాలు

### "తాలీమ్ ఏ హునర్" టాలెంట్ టెస్ట్‌కు నంద్యాలలో విస్తృత ఏర్పాట్లను పరిశీలించిన చీఎం ఫిరోజ్



**నంద్యాల సిటీ బ్యూరో మే 16 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లాలోని ముస్లిం పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించేందుకు ఈనెల 17వ తేదీన నిర్వహించనున్న "తాలీమ్ ఏ హునర్ ఎడ్యుకేషన్ మిషన్ టాలెంట్ టెస్ట్" పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి సబిహా పర్వీన్ తో కలిసి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చీఎం ఫిరోజ్ పరిశీలించారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన ముస్లిం పేద విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులని, ముఖ్యంగా 450కు పైగా మార్కులు సాధించిన వారికి దరఖాస్తు చేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అలాగే జదీూజు, ×జూజు పరీక్షల్లో 75 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు కూడా అర్హులని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులలో ప్రతిభ ఆధారంగా కేవలం 250 మంది విద్యార్థులను మాత్రమే ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఐఐటీ, జేఈఈ, నీట్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్‌తో పాటు ఉచిత వసతి సదుపాయం కల్పించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నంద్యాల జిల్లా నుంచి సుమారు 750 మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారని, పరీక్ష ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకునిర్వహించబడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 10వ తరగతి సిలబస్ ఆధారంగా మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్, నేచురల్ సైన్స్ అంశాలపై ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. నంద్యాల మున్సిపల్ హైస్కూల్‌లో 240 మంది విద్యార్థులు, శ్రీనివాస్ సెంటర్‌లోని నేషనల్ డిగ్రీ కాలేజ్‌లో 450 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లు మరియు అవసరమైన పత్రాలు వెంట తీసుకురావాలని సూచిస్తూ, పరీక్షను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి సబిహా పర్వీన్, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ ఇమ్రాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా దాసరి పేటలో పరిశుభ్రత కార్యక్రమం




**వెలుగోడు, మే 16 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని దాసరి పేటలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో శనివారం విస్తృత స్వచ్ఛత కార్యక్రమం జరిగింది. సామూహిక, వ్యక్తిగత మరుగుదొడ్ల పరిసరాలను శుభ్రపరిచి, మహిళల మరుగుదొడ్ల కాంప్లెక్స్‌ను పూర్తిగా శుభ్రం చేసి సున్నం పూయించారు. అలాగే గ్రామ ప్రజలకు శుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హీరాలాల్ నాయక్, తహసీల్దార్ శ్రీనివాసగౌడ్, ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ గంధం మురారి, గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లి నరేంద్ర, గ్రామపంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తమ గ్రామ ప్రజలు ఉన్నారు. అధికారులు గ్రామాల్లోని శుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని ప్రజలకు సూచించారు.




## డీఆర్వో అశోక్‌ను సత్కరించిన కొత్తూరు ప్రధాన అర్చకులు నారాయణస్వామి



**పాణ్యం ప్రతినిధి. నంది పత్రిక:** నంద్యాల జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) పి.అశోక్‌ను శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణస్వామి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని డీఆర్వో కార్యాలయంలో ఆయనను కలిసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా డీఆర్వోకు నారాయణస్వామి శాలువా, స్వామివారి శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రతిమ, కంకణ ధారణ చేసి వేద ఆశీర్వచనాలు అందించారు. స్వామివారి కృపాకటాక్షాలతో జిల్లా ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా అర్చకులు ఆకాంక్షించారు.

## నీట్ పేపర్ లీక్ కేసు

పుణెకు చెందిన మనీషా బోటనీ విభాగంలో సీనియర్ అధ్యాపకురాలు

మనీషాను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ పక్రియలో స్జబెక్ట్ ఎక్స్‌పర్ట్‌గా నియమించింది. ఏప్రిల్ నుంచి ఆమె కొందరు నీట్ అభ్యర్థులకు తన ఇంటి వద్దే శిక్షణా తరగతులను నిర్వహించారు. ఆ సమయంలోనే ఆమె వారికి నీట్ పరీక్షకు సంబంధించిన బోటనీ, జువాలజీ పేపర్లలోని ప్రశ్నలను లీక్ చేశారు. ఆ ప్రశ్నలను నోట్ బుక్‌లో రాసుకోవాలని, టెక్ట్స్ బుక్‌లో మార్క్ చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆమె లీక్ చేసిన ప్రశ్నలు మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షలోని ప్రశ్నలతో సరిపోలినట్టు సీబీఐ అధికారులు వెల్లడించారు . ఇప్పటికే ఈ కేసులో పుణెకు చెందిన కెమిస్ట్రీ లెక్చరర్ పీవీ కులకర్ణిని కూడా సీబీఐ అరెస్ట్ చేసింది. కులకర్ణి గత కొన్నేళ్లుగా నీట్ ప్రశ్నాపత్రం రూపొందించే అధికారిక నిపుణుల కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. కాగా, నీట్ ప్రశ్నాప్రతం లీకేజీ వ్యవహారంలో ఇప్పటివరకు ఢిల్లీ, జైపూర్, నాసిక్, పుణె, గురుగ్రామ్, అహిల్యానగర్ నుంచి తొమ్మిది మందిని సీబీఐ అరెస్ట్ చేసింది.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి



**బనగానపల్లె మే 16నందిపత్రిక** రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి శనివారం విస్తృతంగా పర్యటించి బనగానపల్లె లోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.పర్యటనలో బనగానపల్లి - కోవెలకుంట్ల రహదారి విస్తరణ పనులు పరిశీలించారు. బనగానపల్లె లో కొనసాగుతున్న బైపాస్ రహదారి వంతెనలు, ఎనకండ్లలో జరుగుతున్న రహదారి వంతెనలను, అవుకు మెట్ట వద్ద పేదల పంపిణికి తయారవుతున్న ఇండ్ల స్టలాలను పరిశీలించారు. ముందుగా గతంలో డబుల్ లైన్లుగా ఉన్న బనగానపల్లె - కోవెలకుంట్ల బీటి రోడ్డును ఇప్పుడు ఫోర్ లైన్ రహదారిగా విస్తరిస్తున్నారు మంత్రి అక్కడికి చేరుకొని అభివృద్ధి పనులును నేడు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.రహదారి విస్తరణ పనులు సాధ్యమైనంత వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు.ప్రజలకు మెరుగైన రహదారులు కల్పన లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రహదారుల నాణ్యత ప్రమాణాలు విషయంలో రాజీపడకుండా పనిచేయాలని అక్కడి కాంట్రాక్టర్లకు సూచించారు.



## జిల్లాలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకుగురైన బాధితులకు మెరుగైన వైద్యం అందించడం జరుగుచున్నది...

### ఆరుగురు డిశ్చార్జ్ ... మిగిలిన వారని పూర్తిగా కోలుకున్న అనంతరం డిశ్చార్జ్ చేస్తాం... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మే 16నంది పత్రిక** పశ్చిమ గోదావరి జిల్లా గణపవరం మండలం శీతలం కొండెపాడు గ్రామానికి చెందిన 12 మంది ఈ నెల 13వ తేదీన కలుషిత ఆహారం తీసుకోవడంతో తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. బాధితులను వెంటనే భీమవరంలోని ప్రైవేట్ ఆసుపత్రులు ఇంపీరియల్ హాస్పిటల్, భీమవరం హాస్పిటల్ కు తరలించి అత్యవసర వైద్యం అందించగా, ప్రస్తుతం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పర్యవేక్షణలో మెరుగైన చికిత్స కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గత నాలుగు రోజులుగా బాధితులకు ప్రత్యేక వైద్య బృందాల ఆధ్వర్యంలో నిరంతర చికిత్స అందిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. చికిత్స పొందుతున్న వారిలో ముఖమట్ల శ్రీనివాసు (48), ముఖమట్ల కనకదుర్గ (44), తోట సత్యనారాయణ (45), తోట సుబ్బలక్ష్మి (45), ఎం. లక్ష్మి కుమారి (26), మహాన్ (3), ఎస్. నరసింహమూర్తి (64), కె. దీపిక (27), ఈద సుజాత (50), కొండేటి ధనలక్ష్మి (43), పచ్చ వెంకటలక్ష్మి (43), నక్కా కాసులమ్మ (65) ఉన్నారు. ఆహార నమూనాలను ఫుడ్ సేఫ్టీ శాఖ ద్వారా పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం బాధితులందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, చికిత్సకు సానుకూలంగా స్పందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ రోజు మే 16న ముఖమట్ల శ్రీనివాసు, ముఖమట్ల కనకదుర్గ, నక్కా కాసులమ్మ, తోట సుబ్బలక్ష్మి, ఎం. లక్ష్మి కుమారి, ఈద సుజాతలను పూర్తిగా కోలుకోవడంతో ఆరుగురిని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. మిగిలిన వారిని కూడా పూర్తి స్థాయిలో కోలుకున్న అనంతరం డిశ్చార్జ్ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఆహార విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఆహారం తీసుకోవద్దని సూచించారు.



## ప్లాస్టిక్ రహిత వినియెగము పెరగాలి.. మంత్రి

### సంజామల లో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర లో పాల్గొన్న మంత్రి




**సంజామల మే 16నందిపత్రిక** ప్లాస్టిక్ వాడకం వల్ల ఎన్నో అనర్దాలు ఉన్నాయని ప్లాస్టిక్ వినియెగాన్ని నిషేదించినప్పుడే మన చుట్టూ ఉన్న పరిసరాలు, వాతావరణము మనందరము ఆరోగ్యాంగా ఉంటామని రాష్ట్ర మంత్రి బీసి జనార్దన్ రెడ్డి తెలిపారు. శనివారం సంజామల మండల కేంద్రంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమం లో మంత్రి పాల్గొన్నారు.మంత్రి ఆధ్వర్యంలో సంజామల మండల టిడిపి కార్యాలయం నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ప్లాస్టిక్ వినియోగము వలన అనర్థాలు, చెట్లు నాటడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, సామాన్య ప్రజలు పాల్గొని మంత్రితో కలిసి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.సందర్భంగా మంత్రి సంజామలలోని స్థానికంగా ఉన్న షాపులను సందర్శించి ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించారు.షాపు యజమానులు, దుకాణాల్లో ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని రాబోయే రోజుల్లో ప్లాస్టిక్ వినియోగిస్తే అధికారులు కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడరని షాపు యజమానులను హెచ్చరించారు.సీఎం చంద్రబాబు సూచనల మేరకు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ప్రతి 3 వ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నాము.నా సతీమణి బీసీ ఇందిరమ్మ బనగానపల్లె పట్టణంలో 3 నెలలు పాటు ఇంటింటికి తిరిగి ప్లాస్టిక్ పై అవగాహన కల్పిస్తే 70 - 80% ప్లాస్టిక్ నివారించగలిగాం నేడు మన జీవితంలో ప్రతి దశలో భాగమైన ప్లాస్టిక్ ను నివారించేందుకు అందరం కలిసికట్టుగా పని చేయాలి.ప్రజల్లో ఈ కార్యక్రమంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.మన శరీరాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకున్నట్లే మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో చెత్త తెచ్చి డ్రైనేజీ కాలువల్లో, వీధుల్లో వేస్తున్నారు.. ఇది అనారోగ్యాలకు కారణం అవుతుంది డ్రైనేజీల్లో చెత్త అడ్డుగా నిలబడి రోడ్ల మీదకి బురద వచ్చి చేరే పరిస్థితి నెలకొంది. చెత్త సేకరణ వాహనాలు వచ్చినప్పుడు మాత్రమే చెత్తను ఆ వాహనాల్లో విధిగా వేయాల్సిన అవసరం ఉంది.ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని అన్నారు.రాష్టాన్ని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రగా మార్చేందుకు ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు స్వయంగా కూడా పాల్గొని ప్రజలకు ప్లాస్టిక్ పై చైతన్యం, అవగాహన కల్పిస్తున్నారని మంత్రి అన్నారు.

# ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషి అవసరం





### ప్రతి ఇంటి వారు బాధ్యతగా మెలగాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మే 16 నంది పత్రిక** పర్యావరణ, ప్రజారోగ్య సంరక్షణ దృష్ట్యా సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా విడనాడి జిల్లాను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు జిల్లా ప్రజలు బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు.ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "ప్లాస్టిక్ రహిత రాష్ట్రం" అనే ఇతివృత్తంతో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ బహిష్కరణ, పర్యావరణహిత వస్తువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం భీమవరం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆనంద ఇన్ సమావేశ హాలులో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాను ప్లాస్టిక్ రహితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని అన్నారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేసి పర్యావరణ పరిరక్షణపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల ద్వారా కుటుంబాలకు, సమాజానికి చైతన్యం చేరుతుందని పేర్కొన్నారు. ప్రతి వార్డులో కేటాయించిన ప్రదేశాల్లోనే చెత్త వేయాలని, కాలువలు, రహదారుల పక్కన చెత్త పారవేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వ్యాపార సంస్థలు తమ దుకాణాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దుకాణాల ఎదుట చెత్త ఉంటే యజమానులనే బాధ్యులుగా పరిగణిస్తామని హెచ్చరించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై వ్యాపారులకు అవగాహన కల్పించి, నిషేధిత ప్లాస్టిక్ విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్లాస్టిక్ విక్రయం మాత్రమే కాకుండా వినియోగంపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, చిన్న వ్యాపారులు బయోడిగ్రేడబుల్ వస్తువులు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, వీధుల్లో వ్యర్థాలను బహిరంగంగా వేయకుండా పర్యవేక్షణ పెంచాలని అన్నారు. గుడ్డ సంచులు, కాగితం సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ప్రజలు ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని, కళాశాలల నుంచి చాంబర్ ఆఫ్ కామర్స్ వరకు అన్ని వర్గాలు ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వార్డుల వారీగా ప్రణాళికలు రూపొందించి ప్లాస్టిక్ నివారణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులతో సమన్వయం చేసుకొని ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. నిషేధిత ప్లాస్టిక్ నిల్వలు, విక్రయాలపై దాడులు నిర్వహించి జరిమానాలు విధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎ.రాంబాబు, బీసీ వెల్ఫేర్ అధికారి ఏవి సూరిబాబు, పబ్లిక్ హెల్త్ అధికారి సోమశేఖర్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి చెరుకువాడ రంగస్వామి, స్వర్ణ వార్డు సిబ్బంది, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది, మెప్మా సభ్యులు, శానిటేషన్ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు...

## ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత వస్తువులను వినియోగించాలి, ప్రోత్సహించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం బ్యూరో చీఫ్ మే 16నంది పత్రిక** స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా, భీమవరం పట్టణంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పట్టణంలోని పలు క్యారీ బ్యాగుల విక్రయ దుకాణాలు, ప్లాస్టిక్ వస్తువుల నిల్వ కేంద్రాలు, హోటళ్లు మరియు రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రతి వ్యాపారి కచ్చితంగా పాటించాలని సూచించారు. సింగిల్ యుజ్డ్ ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ గ్లాసులు, పేపర్ కోటింగ్ కలిగిన ప్లేట్లు తదితర నిషేధిత వస్తువుల విక్రయం పూర్తిగా నిలిపివేయాలని హెచ్చరించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా వస్త్ర సంచులు, నార సంచులు, కాగితపు సంచులు వంటి ప్రత్యామ్నాయ వస్తువులను మాత్రమే విక్రయించాలని దుకాణదారులకు సూచించారు. హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, హాస్టళ్లు మరియు ఆహార పదార్థాల విక్రయ కేంద్రాల్లో ఆకులతో తయారుచేసిన ఇస్తరాకులు, అరిటాకులు మరియు ఇతర సహజ పదార్థాలతో తయారైన ప్లేట్లు, ప్యాకింగ్ వస్తువులను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. ఆహార పదార్థాల నిల్వ మరియు సరఫరాలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగం పూర్తిగా నివారించాలని, పర్యావరణానికి హాని కలిగించని పదార్థాలను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను విక్రయించే దుకాణాలపై భారీ జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణ యజమానులు తమ వద్ద ఉన్న ప్లాస్టిక్ నిల్వలను వెంటనే తొలగించి, భవిష్యత్తులో అలాంటి వస్తువులను కొనుగోలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా రెస్టారెంట్లు, టిఫిన్ హోటళ్లకు ప్లాస్టిక్ వస్తువులను సరఫరా చేయవద్దని వ్యాపారులకు సూచించారు. ప్లాస్టిక్ నియంత్రణ మరియు పర్యావరణ పరిరక్షణలో ప్రజలు, వ్యాపారులు సమిష్టిగా భాగస్వాములు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరిస్తేనే ప్లాస్టిక్ రహిత సమాజం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ తనిఖీలలో మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా పచ్చదనంతో ఉంచుకోవాలి



**ఆళ్లగడ్డప్రతినిధి మే 16నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆరోగ్యకరంగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంద్రా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది కాబట్టి గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, పచ్చదనంతో ఆరోగ్యకరంగా జీవించేందుకు మనందరం బాధ్యత వహించాలని ఆళ్లగడ్డ మండల ప్రత్యేక అధికారి శ్రీ హరి గోపాల్, మండల తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు. శనివారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని ఆర్ కృష్ణాపురంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంద్రా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పుర విధులను శుబ్రం చేసి, పొడిచెత్త, తడి చెత్తలను వేరుచేసి ప్రత్యేక నిలువ కేంద్రాలలో వేశారు. అనంతరం గ్రామంలో వ్యక్తిగత సుబ్రతను పాటిస్తూ, పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేందుకు, పచ్చదనాన్ని పెంపొందించేందుకు బాధ్యత వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ అజీజ్, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విదేశీ పర్యటనలపై పన్ను అంటూ కథనాలు

సర్‌చార్జ్ విధించేందుకు యోచిస్తోందంటూ వచ్చిన వార్తలపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆ కథనంలో నిజమనేదే లేదని తేల్చి చెప్పారు. పశ్చిమాసియా ఘర్షణలతో ముడిచమురు ధరలు పెరగడం, రూపాయి మారకం విలువ అంతకంతకూ పతనం అవుతున్న నేపథ్యంలో ఆర్థిక రంగంపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రభుత్వం విదేశీ పర్యటనలపై తాత్కాలికంగా పన్ను విధించేందుకు యోచిస్తోందని సీఎన్‌బీసీఒక కథనాన్ని ప్రసారం చేసింది. ఈ కథనంపై ప్రధాని ఘాటుగా స్పందించారు. 'ఇది పూర్తిగా అసత్యం. ఈ కథనంలో వాస్తవమనేదే లేదు. విదేశీ పర్యటనలపై ఆంక్షలు విధించే ప్రశ్నే లేదు. వ్యాపార నిర్వహణ, ప్రజల జీవనాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు మేము కట్టుబడి ఉన్నాము' అని ప్రధాని ఎక్స్ వేదికగా స్పష్టతనిచ్చారు. ప్రధాని పోస్టు తరువాత ఆ వార్తా ఛానల్ కూడా తన కథనాన్ని ఉపసంహరించుకుంది. తమ కథనంలో కచ్చితత్వం లోపించిందని అంగీకరించింది. ఈ తప్పిదానికి విచారం వ్యక్తం చేస్తున్నామంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. దేశంలో ఇంధన రంగంలో గడ్డు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రధాని శుక్రవారం యూఏఈలో పర్యటించారు. భారత్‌లో వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలకు సంబంధించి యూఏఈతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. దేశీయ ఇంధన రంగ భద్రత, ధరల హెచ్చుతగ్గుల నుంచి రక్షణ దిశగా ఈ ఒప్పందం కుదిరింది.

# గృహ గణన నమోదును ఈ నెల 28 నాటికి నూరు శాతం పూర్తి చేయాలి


### జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం బ్యూరో చీఫ్ మే 16 నంది పత్రిక** జిల్లాలో జరుగుతున్న గృహ గణన నమోదును ఈ నెల 28వ తేదీ నాటికి నూరు శాతం పూర్తి చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలో గృహ గణన నమోదు ప్రగతిపై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురపాలక సంఘాలు, మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గృహ గణన నమోదు కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయడానికి అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని తెలిపారు.తహసిల్దార్లు, ఎంపీడీవోలు గ్రామాలు, వార్డుల్లో పర్యటిస్తూ రోజువారీ ప్రగతిని సమీక్షించి, ఎన్యూమరేటర్ల పనితీరును పరిశీలించాలని ఆదేశించారు. భీమవరం, ఆకివీడు పురపాలక సంఘాల పరిధిలో గృహ గణన నమోదు లక్ష్య సాధనలో వెనుకబడిన పరిస్థితిపై జాయింట్ కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఎన్యూమరేటర్ రోజుకు కనీసం 40 నుండి 50 ఇళ్ల గణన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన లక్ష్యంలో 10 శాతం కూడా పూర్తి చేయని ఎన్యూమరేటర్లతో జాయింట్ కలెక్టర్ వెబ్ ఎక్స్ ద్వారా నేరుగా మాట్లాడి, ప్రగతి లోపానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే రెండు రోజుల్లో పనితీరులో గణనీయమైన పురోగతి కనిపించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.క్షేత్రస్థాయిలో సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు సమిష్టిగా కృషి చేసి గృహ గణన నమోదును నిర్ణీత గడువులోగా నూరు శాతం పూర్తి చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఐగాట్ కర్మయోగి పోర్టల్ ద్వారా నైపుణ్యాభివృద్ధి కోర్సులు పూర్తి చేసి తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ మే 16 నంది పత్రిక** జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐగాట్ కర్మయోగి పోర్టల్‌లో ఉద్యోగులు పూర్తి చేసిన కోర్సుల ప్రగతిని ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులతో శాఖల వారీగా, మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ఐగాట్ కర్మయోగి పోర్టల్ ద్వారా ఉద్యోగులు పూర్తి చేసిన కోర్సుల విషయంలో పశ్చిమ గోదావరి జిల్లా రాష్ట్ర స్థాయిలో దిగువ స్థానంలో ఉండటం ఆందోళన కలిగించే విషయమన్నారు. గత ఐదు నెలలుగా సమీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు, ఉద్యోగులు నైపుణ్యాభివృద్ధి కోర్సుల పూర్తి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. 010 పద్దు కింద జీతాలు పొందుతున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా ఐగాట్ కర్మయోగి పోర్టల్‌లో నమోదు చేసుకుని, శాఖాపరమైన కోర్సులను పూర్తి చేయాలని సూచించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు తమ వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి కనీసం 48 కోర్సులు పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. డీడీవోలు తమ పరిధిలోని ఉద్యోగులతో కోర్సులు పూర్తి చేయించేందుకు రోజువారీ సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వచ్చే సోమవారం నాటికి ప్రతి శాఖ గణనీయమైన ప్రగతి సాధించాలని స్పష్టం చేశారు. జిల్లాలో అత్యధిక ఉద్యోగులు పనిచేస్తున్న విద్యాశాఖ, పంచాయతీరాజ్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ శాఖలలో నమోదులు మరియు కోర్సుల పూర్తి శాతం తక్కువగా ఉందని పేర్కొంటూ, ఆయా శాఖాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సిబ్బందిచే కోర్సులు పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రగతిలో వెనుకబడిన జిల్లాను రాష్ట్రంలో మొదటి వరుసలో నిలిపేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ నాగరాణి పిలుపునిచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భీమవరం డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వెంకటలక్ష్మి, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు

డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై తల్లిదండ్రులకు విస్తృత అవగాహన కల్పించాలి

### ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మే 16,నంది పత్రిక** రాబోయే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను గణనీయంగా పెంచేందుకు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారులు, ఏపీసీలు, సెక్టోరల్ అధికారులతో "బడి పిలుస్తోంది" కార్యక్రమం అమలు తీరు పై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికల పెంపు కోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు, నాణ్యమైన బోధన, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై తల్లిదండ్రులకు సమగ్ర అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతోందని, కోట్లాది రూపాయల వ్యయంతో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు ఉచిత యూనిఫార్ములు, పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు అందించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పోషకాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యాబోధన జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు చెల్లించలేక అనేక మంది తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సదుపాయాల గురించి వివరించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ఆసక్తి చూపినప్పటికీ, సంబంధిత సర్టిఫికెట్లు ఇవ్వకుండా ప్రైవేట్ యాజమాన్యాలు అడ్డంకులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గ్రామం, ప్రతి వార్డులో డోర్ టు డోర్



ప్రచార కార్యక్రమాలు నిర్వహించి తల్లిదండ్రులను చైతన్యపరచాలని అధికారులను కోరారు. "బడి పిలుస్తోంది" కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, మండల విద్యాశాఖ అధికారులు, ఏపీసీలు, సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యల ఫీడ్ ధరల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు

### - ఆక్వా రైతుల ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు
### - రైతులకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయం తీసుకోవాలని ఇటీవల కేంద్రానికి లేఖ రాసిన సీఎం చంద్రబాబునాయుడు
### - మరోమారు కేంద్రానికి విజ్ఞప్తి చేయనున్న రాష్ట్ర ప్రభుత్వం




**అమరావతి, బ్యూరో చీఫ్ మే 16నంది పత్రిక** రొయ్యల ఫీడ్ ధరల పెంపు అంశంపై ఆక్వా రైతులు, ఫీడ్ తయారీ సంస్థలు, శాస్త్రవేత్తలు, ప్రాసెసర్లు, సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం కీలక సమావేశం నిర్వహించింది. ఏపీ సచివాలయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఫీడ్ ధరల పెంపు ప్రభావం, ఆక్వా రంగ భవిష్యత్తు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై విస్తృత చర్చ జరిగింది. సమావేశంలో ఫిషరీస్ కమిషనర్ రాష్ట్రంలో ప్రస్తుత ఆక్వా పరిస్థితులు, రొయ్యల ఉత్పత్తి, ఫీడ్ వినియోగం, ప్రస్తుతం ఉన్న ఫీడ్ ధరలు మరియు ఫీడ్ తయారీ సంస్థలు కోరుతున్న ధరల పెంపుపై వివరించారు. మరోవైపు రైతులు ప్రస్తుత ధరలను కొనసాగించాలని కోరిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. జ×దీూ శాస్త్రవేత్తలు జనవరి 2026 నుంచి మే 2026 వరకు సోయా, ఫిష్ మీల్, ఫిష్ ఆయిల్ వంటి ప్రధాన ముడి పదార్థాల ధరలు భారీగా పెరిగినట్లు వివరించారు. ఈ పెరుగుదల కారణంగా ఫీడ్ తయారీ వ్యయం సగటున కిలోకు రూ.31.03 వరకు పెరిగిందని వెల్లడించారు. ప్రత్యామ్నాయ ముడి పదార్థాల వినియోగంపై కూడా సూచనలు చేశారు. ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ జనవరి నుంచి ఏప్రిల్ 2026 మధ్య ప్రధాన ముడి పదార్థాల ధరలు 20 శాతం కంటే ఎక్కువగా పెరిగాయని తెలిపారు. ఫిష్ మీల్ ధర మెట్రిక్ టన్నుకు రూ.1.55 లక్షల నుంచి రూ.2.40 లక్షలకు, ఫిష్ ఆయిల్ రూ.2.80 లక్షల నుంచి రూ.4.40 లక్షలకు, సోయా లెసితిన్ రూ.68 వేల నుంచి రూ.1.10 లక్షలకు, ఋావీ రూ.2.71 లక్షల నుంచి రూ.6.50 లక్షలకు పెరిగినట్లు వివరించారు. ఈ ముడి పదార్థాల ధరల పెరుగుదల వల్ల ఒక్కో మెట్రిక్ టన్ను ఫీడ్ తయారీలో సుమారు రూ.25,115 అదనపు భారం పడుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రొయ్యల ఫీడ్ ధరలను కిలోకు రూ.25 నుంచి రూ.31 వరకు పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. లేకపోతే ఫీడ్ తయారీ యూనిట్లు కొనసాగించడం కష్టమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే రైతు ప్రతినిధులు దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ముడి పదార్థాల ధరలు పెరిగినప్పుడు మాత్రమే ఫీడ్ ధరలు పెంచుతున్న కంపెనీలు, ధరలు తగ్గినప్పుడు మాత్రం రైతులకు లాభం చేకూర్చడం లేదని విమర్శించారు. ఫీడ్ తయారీ సంస్థలు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులు ఒకే వ్యాపార వర్గంగా వ్యవహరిస్తూ రైతులపై అదనపు భారం మోపుతున్నారని ఆరోపించారు. రైతులు వేసవి పంట పూర్తయ్యే వరకు కనీసం రెండు నెలలపాటు ప్రస్తుత ఫీడ్ ధరలను కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ־ూాూాణాూా లైసెన్స్ కలిగిన అన్ని ఆక్వా ఫార్ములకు యూనిట్‌కు రూ.1.50 చొప్పున రాయితీ విద్యుత్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా సుమారు 12,500 ఆక్వా కనెక్షన్లకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఫిష్ మీల్ ఎగుమతులపై కేంద్రం ఇస్తున్న ప్రోత్సాహకాలు, సోయా దిగుమతులపై నిషేధం వంటి అంశాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ మేరకు కొద్దిరోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి లేఖ రాసారు. రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని మరోసారి కేంద్రాన్ని విజ్ఞప్తి చేయనున్నారు. అలాగే కోళ్ల ఫీడ్ ధరల విధానాన్ని అనుసరించి ప్రతి నెలా ముడి పదార్థాల ధరల ఆధారంగా రొయ్యల ఫీడ్ ధరలను నిర్ణయించే విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించారు. రొయ్యల కొనుగోలు ధరలను కూడా 15 రోజుల గడువుతో నిర్ణయించే విధానాన్ని అమలు చేయాలని సమావేశంలో అభిప్రాయపడారు. రైతులు అపోహలు, తప్పుడు ప్రచారాలకు గురికాకుండా సరైన సమయంలో పంట కోత చేపట్టేందుకు ఈ నిర్ణయాలు దోహదపడతాయని అధికారులకు తెలిపారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రికి నివేదించి తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తెలిపారు.

ఈ సమావేశంలో ఫిషరీస్ కమిషనర్ రామశంకర్ నాయక్, ־ూాూాణాూా కో-వీసీ అనం వెంకటరమణారెడ్డి, ఓఎస్డీ పొలినాయుడు, జ×దీూ చెన్నై, జ×ఖీూ విజయవాడ శాస్త్రవేత్తలు, ా×ఖీ కాకినాడ ప్రిన్సిపాల్, ఫిషరీస్ యూనివర్సిటీ డీన్, పీూజుణాూ ప్రతినిధులు, ఆక్వా రైతు సంఘాలు, ఆక్వా అడ్వైజరీ కమిటీ సభ్యులు, ־ూాూాణాూా డైరెక్టర్లు, రొయ్యల ఫీడ్ తయారీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పెంపుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

### వచ్చే వారంలో 10 వేల అడ్మిషన్ల లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**నంద్యాల బ్యూరో, మే 16(నంది పత్రిక):-** ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించి విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంఈఓలు, హెడ్మాస్టర్లు, అంగన్‌వాడీ సూపర్వైజర్లతో బడి పిలుస్తోంది కార్యక్రమం క్రింద అడ్మిషన్లు, ట్రాన్సిషన్ శాతం, రీ-అడ్మిషన్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫస్ట్ క్లాస్‌కు అర్హత ఉన్న 14,248 మంది చిన్నారుల్లో ప్రస్తుతం 7,615 మంది మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, ఇది 53.41 శాతమేనని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే వారంలో కనీసం 10 వేల అడ్మిషన్లు పూర్తి చేయాలని కలెక్టర్ లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు అందుతున్నప్పటికీ ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పదవ తరగతి ఫలితాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థుల ఫలితాల విషయంలో ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను తరచూ తనిఖీ చేసి మౌలిక వసతులు పరిశీలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



# ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు అవ్వాలి.

### ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.

**బీమవరం బ్యూరో చీఫ్ మే 16నంది పత్రిక** ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్లాస్టిక్ నివారణపై పాత మునిసిపల్ కార్యాలయం నుండి శనివారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో కమిషనర్ తో పాటు గ్రీనరి అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిటిడి బోర్డు మెంబెర్ భానుప్రకాష్ రెడ్డి, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం తదితరులు పాల్గొని ప్రారంభించారు. ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే నష్టాల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర భాగంగా ప్రతి మూడవ శనివారం ఒక థీమ్ తో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 'ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్' అనే థీమ్ తో ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించి, పూర్తిగా ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యమని తెలిపారు. తిరుపతిని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వలన అనేక అనర్తాలు కలుగుతున్నాయని వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని తెలిపారు. ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులు వంటి పర్యావరణహితమైన వస్తువులను వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాదవ్, డి.ఈ లు రాజు, వెంకట ప్రసాద్, అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com